


# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

బుధవారం 09-07- 2025

4 పేజీలు




# వైసీపీ నేతలు తీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవు

**మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ వ్యాఖ్యలపై మంత్రి కందుల దుర్గేష్ ఆగ్రహం**

**కోవూరు ఎమ్మెల్యే, మహిళా శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై నల్లపురెడ్డి వ్యాఖ్యలు సభ్యసమాజం తలదించుకునేలా ఉన్నాయని ఫైర్**

**ప్రజలు వైసీపీని 11 సీట్లకే పరిమితం చేసినా బుద్ధి మారలేదని మండిపాటు**

**నల్లపురెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని మంత్రి దుర్గేష్ ప్రకటన**

**ఆయనపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక..వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్**



**రాజమహేంద్రవరం జూలై 9 మనం బ్యూరో** : కోవూరు ఎమ్మెల్యే, మహిళా శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ వ్యాఖ్యలు సభ్యసమాజం తలదించుకునేలా ఉన్నాయని, ఆయన వెంటనే క్షమాపణలు చెప్పకపోతే కఠిన చర్యలు తప్పవని మంత్రి కందుల దుర్గేష్ ఫైర్ అయ్యారు.ప్రజలు వైసీపీని 11 సీట్లకే పరిమితం చేసినా బుద్ధి మారలేదని మండిపడ్డారు. మహిళా లోకాన్ని అగౌరవపరిచేలా చేసిన నల్లపురెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహిళలను అగౌరవపర్చడం సరికాదన్నారు. రాజకీయ విమర్శలు దాటి వ్యక్తిగత విమర్శలు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. వ్యక్తిగత జీవితాన్ని ఉద్దేశించి కించపరిచేలా మాట్లాడటం హేయమైన చర్య అన్నారు. స్త్రీలను విమర్శించడం వైసీపీ నేతలకు పరిపాటిగా మారిందన్నారు. వైసీపీ నేతలకు మహిళలంటే ఎందుకంత ద్వేషమని నిలదీశారు.యావత్ మహిళా లోకాన్ని కించపరిచి సభ్య సమాజాన్ని ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. మహిళలను కించపరుస్తుంటే వైసీపీ అధినాయకుడు జగన్ ఏం చేస్తున్నారు. ఆయన మౌనంగా ఉంటే సరిపోతుందా, ఖండించి చర్యలు తీసుకునే బాధ్యత లేదా అని నిలదీశారు. కూటమి ప్రభుత్వం మహిళా లోకానికి అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి





**యు.కొత్తపల్లి జూలై 8 (మనం న్యూస్)** : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని జనసేన పార్టీ పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ మర్రి రెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఒక్కరోజు మొక్కలు నాటే కార్యక్రమం శ్రీరామ్ పురం పంచాయతీ ముమ్మిడి వారి పోడు దొడ్డి రాజారావు రైతు పొలంలో మంగళవారం పండ్ల మొక్కలను నాటారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని రక్షించడంతోపాటు కాలుష్యా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దొచ్చొన్ని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్,మురాల శెట్టి సునీల్ కుమార్, జ్యోతుల శ్రీనివాస్, ఏపీవో కొండలరావు, తెలగంశెట్టి వెంకటేశ్వరరావు , సర్పంచ్ రావి రమేష్, తదితరులు పాల్గొన్నారు

# విజయవాడలో 'కన్నప్ప' ప్రత్యేక ప్రదర్శన

**అఘోరాలు , సాధువులు, నాగ సాధువులతో పాటుగా వీక్షించిన డా. ఎం. మోహన్ బాబు**





**గాంధీనగర్ జూలై 8 మనం న్యూస్ :** విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'కి మంచి రెస్పాన్స్ వస్తోన్న సంగతి తెలిసిందే. జూన్ 27న విడుదలైన ఈ చిత్రానికి ఆడియెన్స్ నుంచి మంచి ఆదరణ దక్కింది. డివోషనల్ బ్లాక్ బస్టర్గా ఈ చిత్రం ఇప్పటికీ సక్సెస్ ఫుల్గా రన్ అవుతోంది. ఈ క్రమంలో మంగళవారం విజయవాడలో ప్రఖ్యాత గజల్ గాయకుడు, సేవ్ టెంపుల్స్ భారత్ సంస్థ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ కన్నప్ప చిత్రాన్ని ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ స్పెషల్ షోని డా.ఎం. మోహన్ బాబుతో పాటుగా నాగ సాధువులు, అఘోరాలు వీక్షించారు. అనంతరం..డా. ఎం. మోహన్ బాబు మాట్లాడుతూ .. "కన్నప్ప' సినిమాను గొప్పగా ఆదరిస్తున్నారు. ప్రతీ చోటా కన్నప్పకి మంచి స్పందన వస్తోంది. విష్ణు నటనను అందరూ కొనియాడుతున్నారు. ఇక ఈ రోజు ఇలా విజయవాడలో సోదరుడు గజల్ శ్రీనివాస్ నేతృత్వంలో షోను నిర్వహించారు. నాగ సాధువులు, సాధువులు, యోగినిలు, అఘోరాలతో కలిసి మరోసారి సినిమాను వీక్షించడం ఆనందంగా ఉంది' అని అన్నారు.గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ .. "కన్నప్ప'ను వెండితెరపైకి మళ్లీ తీసుకు రావడం ఓ గొప్ప నిర్ణయం. చిత్రం అద్భుతంగా ఉంది. విష్ణు నటన కన్నుల విందుగా అనిపించింది. కన్నప్ప జీవితాన్ని మరోసారి ఇంత అద్భుతంగా తీసిన నిర్మాత మోహన్ బాబు గారికి ధన్యవాదాలు. సినిమా ఆద్యంతం రోమాంచితంగా ఉంది. సంపూర్ణమైన భక్తి రస చిత్రంగా తీసిన చిత్రం అందరినీ ఆకట్టుకుంటోంది. అక్షయ్ కుమార్ గారు, ప్రభాస్ గారు, మోహన్ బాబు గారు, మోహన్ లాల్ గారు, శరత్ కుమార్, విష్ణు నటన అందరినీ కదిలించింది. ఈ రోజు నాగ సాధవులు, సాధువులు, మాతాజీలు, యోగినీలు ఎంతో మంది సినిమాను చూసి ఆనందిస్తున్నారు' అని అన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా చొరవ చూపాలి

- జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ సంఘం (దిశ) చైర్మన్ పురందేశ్వరి





**రాజమహేంద్రవరం, జులై 8, మనం న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి, ఆయా పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందేలా చూడాలని రాజమహేంద్రవరం లోక్ సభ సభ్యురాలు, దిశ కమిటీ చైర్మన్ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. మంగళవారం రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన తూర్పుగోదావరి జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల స్థితిగతులను తెలుసుకోవడానికి, అమలులో ఉన్న లోటుపాట్లను సరిదిద్ది పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేసేలా ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో సమీక్షా చేసిన వాటిపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడానికి దిశ కమిటీ సమావేశం దోహదం చేస్తుందని చెప్పారు. క్షేత్రస్థాయిలో ఆయా పథకాల అమలు ఎలా జరుగుతుందో ప్రజా ప్రతినిధులకు అవగాహన ఉంటుంది కనుక వారిని కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్, ఘన వ్యర్థాల నిర్వహణ, జల్ జీవన్ మిషన్, అమృత్ పథకం, ఫసల్ బీమా యోజన, పింఛన్లు, గృహ నిర్మాణం, క్షయ వ్యాధి నివారణ కార్యక్రమం, పీఎం సూర్య ఘర్ పథకాలపై ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బత్తుల బలరామకృష్ణ, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తో కలసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతి పథకంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా, నమోదైన లబ్ధిదారుల సంఖ్య, ఇప్పటివరకు జరిగిన పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ప్రతినిధుల అభిప్రాయా లను తెలుసుకొని పథక లోపాలను సరిదిద్దడానికి, సమర్థంగా అమలు చేయడానికి సూచనలు చేశారు. ఇందులో భాగంగా గ్రామీణ ఉపాధి హామీ పథక పని దినాలను పెంచాలని, డ్రైయిన్ ల నిర్మాణం అంచనా వ్యయాన్ని లక్ష రూపాయల నుంచి పది లక్షలకు పెంచాలని, రహదారుల వెడల్పును పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగకపోవడం వల్ల 15 ఆర్థిక సంఘం నిధులు అందడం లేదని, అమృత్ పథకంలోని ఈ నిబంధన నుంచి రాష్ట్రాన్ని మినహాయించాలని కేంద్రాన్ని కోరనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జల్ జీవన్ మిషన్ పనులు సక్రమంగా జరగలేదని వీటిపై విచారణ జరపాలని ఈ సమావేశం లో నిర్ణయించినట్లు చెప్పారు. ఆయిల్ ఫామ్ యంత్రాలను ఉన్నతీకరించాల్సిన (అప్ గ్రేడ్) అవసరం ఉందన్నారు. సేంద్రీయ వ్యవసాయం ద్వారా పండించిన పంటలకు సర్టిఫికేషన్ ఇవ్వాలని చెప్పారు. వీటికి మెరుగైన ధర లభించడం కోసం జిల్లాలోని మార్కెట్ యార్డు లను ఈనామ్ తో అనుసంధానించాలని చెప్పారు. విజయవాడలోని కొబ్బరిబోర్డు కార్యాలయాన్ని రాజమండ్రి లేదా అమలాపురానికి తరలించాలన్నారు. పసల్ బీమా యోజన వర్తించే పంటలలో పొగాకును కూడా నోటిఫై చేయాలని కేంద్రానికి సిఫారసు చేయనున్నట్లు తెలిపారు. సర్వైకల్ క్యాన్సర్, సిజేరియన్లు వంటి మహిళా ఆరోగ్య అంశాలపై క్యాంపెయిన్ నిర్వహించా లన్నారు. క్షయ వ్యాధి నియంత్రణ కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతి ఒక్కరూ ఒక టి. బి. రోగిని దత్తత తీసుకోవాలన్నారు. "నిక్షయ మిత్ర" గా ఒక టీబీ పేషెంట్ ను దత్తత తీసుకున్న జిల్లా కలెక్టర్ ను ప్రత్యేకంగా అభినందించారు. పథకాలు అమలు సమయంలో ప్రోటోకాల్ తప్పక పాటించాలని, ప్రజా ప్రతినిధులను విస్మరించవద్దని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ ఈ సమావేశం ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్వహిస్తున్న మొదటి సమావేశమని చెప్పారు. మూడు నెలలకి ఒకటి చొప్పున సంవత్సరం లో నాలుగు దిశ సమావేశాలు జరుగు తాయన్నారు. అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని, ప్రజా ప్రతినిధులు అడిగిన వివరాలు అంద జేయాలని చెప్పారు. అనర్హు లకు పింఛన్ మంజూరు చేసిన, నిధులు దుర్వినియోగం చేసిన అధికారులపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు. శాసన పరిషత్ సభ్యులు సోము వీర్రాజు మాట్లాడుతూ శాసనసభ సమావేశాల కంటే జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ సంఘం సమావేశం అత్యంత కీలకమైందన్నారు. విజ్జేశ్వరం గ్రామంలో గతంలో నాటిన చెట్ల నుంచి లక్ష రూపాయల ఆదాయం వస్తోందని, మిగిలిన చోట్ల పర్యవేక్షణ లేక మొక్కలు చనిపోయాయని చెప్పారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకంలో మస్టర్ వేసే పద్ధతిలో దుర్వినియోగం జరుగుతోందని, దీనిని నివారించాలని, ఆడిటింగ్ మరింత పటిష్టంగా ఉండాలని అన్నారు. ఈ పథకం కింద పాఠశాలల ప్రహరీ గోడలు నిర్మించే అంశాన్ని పరిశీలించాలన్నారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అనర్హులకు కూడా వికలాంగుల పెన్షన్లు ఇచ్చారని దీనికి బాధ్యులైన అధికారులపై చర్యలు చేపట్టాలని కోరారు. క్షయ వ్యాధులు ఇటీవల కాలంలో మళ్లీ పెరగడానికి గల కారణాలను అన్వేషించాలన్నారు. అమలవుతున్న పథకాల గురించి రైతులకు అవగాహన ఉండటం లేదని, వారికి అవగాహన కల్పించాలన్నారు. రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో జల్ జీవన్ మిషన్ పథకంలో అవకతవకలు జరిగాయని, పైపులైన్లు సరిగా వేయకపోవడం వల్ల ఎవరికి తాగునీరు అందలేదని చెప్పారు. హౌసింగ్ బోర్డ్ లో తాగునీటి సమస్య ఉందని పాలచర్ల నుంచి పైప్ లైన్ వేసి నీరందించాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సి ఈ వో లక్ష్మణ రావు , సీతానగరం పెరవలి కడియం ఎంపిపి లు , చిట్యాల, కేశవరం, ధర్మవరం, ఎమ్ ఆర్ పాలెం పంచాయతీలు సర్పంచ్ లు (దిశా కమిటీ సభ్యులు), జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ సినిమాల్లోనే కాదు.. రాజకీయాల్లోనూ హీరోనే

- రాజకీయాల్లో విమర్శలు హుందాతనంగా ఉండాలి
- జనసేన జిల్లా అధ్యక్షుడు వై శ్రీనివాసు
- రాజకీయాలనుండి ఎప్పుడు తప్పుకుంటావు
- జనసేన రాష్ట్ర కార్యదర్శి గంటా స్వరూప దేవి




**రాజమహేంద్రవరం, జూలై 08, మనం న్యూస్ :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సినిమాల్లోనే కాదు, రాజకీయాల్లోనూ హీరోనని ఆయనను విమర్శించే స్థాయి రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజాకు లేదని జనసేన జిల్లా అధ్యక్షుడు వై శ్రీనివాసు అన్నారు. పిఠాపురంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై జక్కంపూడి రాజా చేసిన అనుచిత వ్యాఖ్యలను శ్రీనివాస్ ఇతర జనసేన నాయకులు ఖండించారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో మంగళవారం జనసేన నాయకులు మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వై శ్రీనివాస్ మాట్లాడుతూ పిఠాపురంలో భీమవరంలో ప్రజలు, కుడి ఎడమలుగా తన్నితే పవన్ కళ్యాణ్ పిఠాపురంలో పడ్డాడని జక్కంపూడి మాట్లాడటం గురువింద సామెతను గుర్తుకు చేస్తుందన్నారు. 2009లో రాజమండ్రి రూరల్లో 2014లో రాజానగరంలో జక్కంపూడి విజయలక్ష్మి పోటీ చేసినప్పుడు ప్రజలు కుడి, ఎడమలుగా తన్నితే వారు ఇంట్లో పడ్డారని గుర్తుంచుకోవాలన్నారు. రాజకీయాల్లో విమర్శలు హుందాతనంగా ఉండాలని, అనుచితంగా మాట్లాడడం నాయకుల లక్షణం కాద న్నారు. ఒక్కసారి అవకాశం అంటూ రాష్ట్రంలో 2019లో అధికారం చేపట్టి అన్ని ప్రజాస్వామ్య వ్యవస్థలను, రాష్ట్రాన్ని నాశనం చేశారని విమర్శిం చారు. రాజానగరం నియోజకవర్గంలోను గత ఐదేళ్ళ గా ఎలాంటి మంచినీరు, రోడ్లు, గృహ నిర్మాణం వంటి మౌలిక వసతులను అభివృద్ధినీ, సంక్షేమాన్ని గాలికి వదిలేసారని, సహజ వనరులు అయిన ఇసుక, కొండలు, గుట్టలు అన్నీ యదేచ్ఛగా దోచుకున్నారని విమర్శించారు. 2024 ఎన్నికల్లో బత్తుల తన కన్నా ఒక ఓటు అధికంగా తెచ్చుకున్న రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ చేసిన జక్కంపూడి రాజా 34 వేల ఓట్లు బత్తులకు మెజారిటీ వస్తే ఇంతవరకు ఎందుకు రాజీనామా చేయలేదని ప్రశ్నించారు. పిఠాపురాన్ని పవన్ కళ్యాణ్ అభివృద్ధి చేయలేదని విమర్శించిన జక్కంపూడి కళ్ళు నుండి కబోది లాగా మారాడని విమర్శించారు. పిఠాపురం నియోజకవర్గంలో కొట్లాది రూపాయలతో రోడ్లు, మంచినీరు, ఆస్పత్రులు మౌలిక వసతులు నిర్మాణం చేస్తున్నారని, రాష్ట్రంలోనే అభివృద్ధిలో రెండో స్థానంలో ఉందన్నారు. జక్కంపూడి కుటుంబీకులకు జనసేన పార్టీలో స్థానం లేనందు వలన పవన్ కళ్యాణ్ పై అనుచితంగా వ్యాఖ్యలు చేస్తున్నారని, పార్టీ తలుపులు తెరిస్తే జిల్లా నుంచి జనసేనలోకి వచ్చే మొట్టమొదటి కుటుంబం జక్కంపూడి దేనని ఎద్దేవా చేశారు. జనసేన రాష్ట్ర కార్యదర్శి గంటా స్వరూప దేవి మాట్లాడుతూ జక్కం పూడి కుటుంబం రాజానగరం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని అక్కడి ప్రజలను బతిమిలాడుకుంటే 2019లో రాజాకు అవకాశం కల్పించారని గుర్తు చేశారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తే 2024 లో ఎందుకు ఓడిపోయారన్నారు. జగన్ సొంత చెల్లిని, తల్లిని రోడ్డున పడేసిన వ్యక్తి అని, అలాంటి నాయకుడి పార్టీలో ఉన్న జక్కంపూడి కి రాజకీయాల్లో హుందాతనం తెలియదన్నారు. భవిష్యత్తులో పవన్ కళ్యాణ్ పై అనుచితంగా వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు జాము సత్యనారాయణ, నరసింహమూర్తి, ప్రసాదు, ఎస్ కే భాషా వల్లి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యానవనం రైతుల పంట పొలాల్లో పండ్ల తోటలు పెంపకం కార్యక్రమం ప్రారంభించిన ఏపీఓ

ఉపాధి హామీ ఏపీఓ గవర కవిత ఆధ్వర్యంలో ఈతకోట గ్రామంలో నిర్వహించిన కార్యక్రమం.

మొక్కలు నాటిన ఎన్డియే కూటమి నాయకులు





**రావులపాలెం జూలై 08 మనం న్యూస్.** ఉద్యానవనం కార్యక్రమంలో ఉపాధి హామీ అధికారులతో కలిసి మొక్కలు నాటిన కూటమి నాయకులు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉద్యానవనం కార్యక్రమంలో భాగంగా రావులపాలెం మండల పరిధిలోని ఈతకోట గ్రామంలో మంగళవారం మండల ఉపాధి హామీ ఏపీఓ. గవర కవిత ఆధ్వర్యంలో రైతుల పొలాల్లో పండ్ల తోటలు పెంపకం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్ డియే కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు మిరియాల రాము, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు యర్రంశెట్టి రాంమోహన్ రావు (రాము), బీజేపీ కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్ గంగ్రోతు వీరగోవిందరావు చేతులు మీదుగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏపీఓ కవిత మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వ ఆర్థిక సాయంతో రైతులకు ప్రోత్సాహం కల్పించే ముఖ్య ఉద్దేశంతో ఉద్యానవనం కార్యక్రమంతో ప్రాజెక్టుల వారీగా 16 రకాల పండ్లు మొక్కలు పూల మొక్కలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. మామిడి, బత్తాయి, నాటు జామ, కోకో మొక్కలు, కొబ్బరి, తైవాన్ జామ, నిమ్మ, సపోటా, సీతా ఫలం, దానిమ్మ, అరటి, నేరుడు, జీడిమామిడి, చింత ఆపిల్ బేర్, గులాబీ, మల్లి డ్రాగన్ ఫ్రూట్, మొరింగా, మునగ మొక్కలను ప్రవేశ పెట్టడం జరిగిందని ఆమె తెలిపారు. ఆయా గ్రామాల్లో అనేక మంది రైతులు వినియోగించు కున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహాయ సహకారాలతో రైతులకు అన్ని విధాలుగా అందించే విధంగా కార్యక్రమాలను నిర్వర్తిస్తుమన్నారు. ఐదు ఎకరాలు లోపు పొలాలు కలిగిన రైతులు పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ పుస్తకం జిరాక్స్ లను పట్టుకెళ్లి ఉపాధి హామీ కార్యాలయంలో వివరాలు అందజేసి ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కవిత కోరారు. ఈ కార్యక్రమంలో రైతు ఏనుగుపల్లి కృష్ణమూర్తి, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ గెడ్డం వెంకటేశ్వరరావు ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన శ్రీ కందుకూరి రాజ్యలక్ష్మి జూనియర్ కళాశాల విద్యార్థులు

- శ్రీ కందుకూరి రాజ్యలక్ష్మి జూనియర్ కళాశాలకు ప్రిన్సిపాల్ ని కేటాయించాలి
- శ్రీ కందుకూరి రాజ్యలక్ష్మి జూనియర్ కళాశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఇవ్వాలి
- కళాశాల నుంచి ఇంటర్మీడియట్ ఆర్.జె.డి ఆఫీస్ వరకు ర్యాలీ



**రాజమహేంద్రవరం, జూలై 08, మనం న్యూస్ :** కందుకూరి రాజ్యలక్ష్మి జూనియర్ కళాశాలకు ప్రిన్సిపాల్ ని కేటాయించాలని, పాఠ్య పుస్తకాలు ఇవ్వాలని, అలాగే మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని కోరుతూ కందుకూరి రాజ్యలక్ష్మి జూనియర్ కళాశాలలో చదువుతున్న 450 మంది విద్యార్థినిలు ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కళాశాల నుంచి ఇంటర్మీడియట్ ఆర్.జె.డి ఆఫీస్ వరకు ర్యాలీ చేసుకుంటూ ఆఫీస్ వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు వై. భాస్కర్, ఎన్. రాజా మాట్లాడుతూ ఎస్.ఎఫ్.ఐ. పోరాట ఫలితంగా 2022 లో ఈ కళాశాల జీవో నెం. 42 ప్రకారం ప్రభుత్వ పరం అయ్యిందని, డిగ్రీ ఇంటర్ కంపోసిట్ కళాశాలలుగా నడిచేవన్నారు. జూనియర్ కళాశాలకు ప్రిన్సిపాల్ ని కేటాయించాలని, పాఠ్య పుస్తకాలు ఇవ్వాలని, అధ్యాపకులను కేటాయించాలని అలాగే మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని కోరుతూ అధికారులకు గత సంవత్సరం నుండి అనేక వినతి పత్రాలు ఇచ్చినా అధికారులు ఇప్పటికి దానిని పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఆర్.ఐ.ఓ నరసింహం, డి.ఇ.వి.ఓ. తో మాట్లాడితే ఇది ప్రభుత్వ కాలేజి కాదు అని చెప్పారన్నారు. ప్రభుత్వ కాలేజికాకుండా ప్రైవేట్ కాలేజి కాకుండా మీరు ఎలా మాతో ఫీజులు కట్టించుకుంటున్నారని, పరీక్షలు ఏవిధంగా రాయనిస్తున్నారని ప్రశ్నించారు. విద్యార్థి సంఘం నాయకులతో అలాగే విద్యార్థినులతో మాట్లాడి మీరు ఇచ్చే వినతిని పై స్థాయి అధికారులకు పంపిస్తామని మీరు అడిగిన డిమాండ్స్ నెరవేరేలా చేస్తామన్నారు. అనంతరం అందరూ ఆర్.ఐ.ఓ, డి.ఇ.వి.ఓ. కు అందరూ కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే ఈ కళాశాలకు ప్రిన్సిపాల్ ని కేటాయించకుండా, అధ్యాపకులను కేటాయించకుండా, పాఠ్య పుస్తకాలు ఇవ్వకుండా ఇంకా నిర్లక్ష్యం చేస్తూ ఉంటే ఇదే ధర్నా ఈ సారి కలెక్టర్ ఆఫీస్ వద్ద నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ నాయకులు కె. జ్యోతి,కనక, చైతన్య, సాహితి, సురేష్, జోసెఫ్, కార్తిక్, హేమంత్, సౌమ్య, మౌళి, లహరి, శివ బాలాజీ, తేజ, సాయి, అన్వేష్, విద్యార్థినిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గొల్లప్రోలులో ఘనంగా వైయస్ జయంతి వేడుకలు.





**గొల్లప్రోలు జూలై 8 మనం న్యూస్ :** గొల్లప్రోలు పట్టణం రాయవరం రోడ్లో మంగళవారం వైయస్సార్ పార్టీ జిల్లా నాయకులు మొగలి అయ్యారావు వైయస్సార్ పార్టీజిలా ్లకార్యదర్శి అంజూరిరాంబా బు.జ్యోతులబీముడుఆధ్వర్యంలో దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి76 వ.జయంతివేడుకలనుఘనంగా నిర్వహించారు దీనిలో భాగంగా వైయస్సార్ పార్టీ శ్రేణులు టపాసులు పేల్చి మిఠాయిలు పంచుకున్నారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ శ్రేణులు మొగలఅప్పారావుచెక్కపల్లి దివాణం మొగలి నారాయణమూర్తి దాసం పూసలు గొల్లప్రోలు నగర పంచాయతీ వైస్ చైర్మన్ గంధం నాగేశ్వరరావుతెడ్లపూ నాగేంద్ర మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తెడ్లపు చిన్నారావు.గంటాఅప్పలస్వామి ఏలేటి నాగేశ్వరరావుమొగలి రాంబా బు.రందికృష్ణరామిశెట్టి సత్తిబాబు మైనంరాజామైనంనూకజి తదితరు లు.ఈకార్యక్రమంలో.పాల్గొన్నారు..

# రాష్ట్ర కాపు జెఎసి సమస్యలను పరిష్కరించాలి

మాజీమంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడికి వినతి పత్రం అందజేసిన రాష్ట్ర కాపు జెఎసి అధ్యక్షులు చందు జనార్ధన్



**గాంధీనగర్ జులై 8 మనం న్యూస్:**రాష్ట్ర కాపు జెఎసి సమస్యలను పరిష్కరించాలని కాపు కార్పొరేషన్ చైర్మన్ మాజీమంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడికి రాష్ట్ర కాపు జెఎసి అధ్యక్షులు చందు జనార్ధన్ వినతి పత్రం అందజేశామని నేడు చందు జనార్ధన్ ఒక ప్రకటనను విడుదల చేశారు.కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాలకు 10 శాతం ప్రత్యేక బీసీ రిజర్వేషన్ కల్పించాలని అదే విధంగా ఈ క్రింద తెలిపిన సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నామన్నారు.కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాలకు ప్రత్యేక బీసీ రిజర్వేషన్ కల్పించాలన్నారు. రాష్ట్రంలో కాపు, తెలగ, బలిజ, ఒంటరి, తూర్పు కాపు, మున్నూరు కాపులపై జరిగే దాడులను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.కృష్ణాజిల్లాకు, కృష్ణానదిపై నూతనముగా నిర్మించే ఐకాన్ బ్రిడ్జికి స్వర్గీయ వంగవీటి మోహనరంగా పేరు నామకరణం చేయాలన్నారు. కాపు కార్పోరేషన్కు ప్రతి సంవత్సరం 3000 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి కాపుల అభివృద్ధికి కృషిచేయాలని, హామీ మేరకు రెండు ఎకరాల్లో కాపు భవనాల నిర్మాణాలు పూర్తిచేసేవిధంగా చూడాలన్నారు.కూటమి ప్రభుత్వం కాపులకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కాపు ఉద్యోగస్తులకు పోలీస్, రెవిన్యూ లాంటి ప్రాధాన్యత గల శాఖల్లో సైతం ఫోకల్ స్థానాల్లో పోస్టింగ్ లు ఇవ్వాలని ఉద్యోగుల అణచివేతపై సరైన దిద్దుబాటు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో తెలంగాణ నుండి ఏపీలో కలిసిన 7 ముంపు మండలాలలో మున్నూరు కాపు కుటుంబ సభ్యుల సమస్యలను పరిష్కరించాలన్నారు. 2014-2019 మధ్య విదేశీ విద్యకోసం వెళ్ళిన విద్యార్థులకు చదువు పూర్తయిన ఫీజులు చెల్లించలేదని, వెంటనే చెల్లించాలన్నారు.

# నిషేధిత మత్తు పదార్థాల అమ్మకాలపై దాడులు





**రాజమహేంద్రవరం, జులై 8, మనం న్యూస్ :** "ఆపరేషన్ సేఫ్ క్యాంపస్" కార్యక్రమంలో భాగంగా స్కూల్లు మరియు కాలేజీలకు సమీపంలో ఉన్న షాపులలో పొగాకు ఉత్పత్తులు, గుట్కా నిల్వలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన తూర్పుగోదావరి జిల్లా పోలీసు వారు మరియు ఈగల్ టీంలు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఉత్తర్వుల ప్రకారం తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు "ఆపరేషన్ సేఫ్ క్యాంపస్" లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గల అన్ని స్కూళ్లు మరియు కాలేజీలకు 100 గజాల సమీప దూరంలో ఉన్న షాపులు, దుకాణాలలో పొగాకు ఉత్పత్తులు, గుట్కా నిల్వలు మరియు ఇతర నిషేధిత మత్తు పదార్థాల అమ్మకాలపై, స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రతి దుకాణంలో క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా జిల్లాలోని అన్ని స్కూళ్ళు మరియు కాలేజీల సమీపంలో గల షాపుల్లో తనిఖీలు నిర్వహించి అనుమతులకు వ్యతిరేకంగా విక్రయాలు నిర్వహిస్తున్న పొగాకు ఉత్పత్తులు, గుట్కా నిల్వలను కోట్పా యాక్ట్ ప్రకారం సీజ్ చేసి, కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ సోదాలు నిరంతరం కొనసాగుతాయని, యువతను పాడు చేసే మత్తు పదార్థాలు, పొగాకు ఉత్పత్తుల నిల్వలు కలిగి ఉన్న, అక్రమంగా వాటిని విక్రయాలు జరిపిన ఏ మాత్రం ఉపేక్షించేది లేదని, అటువంటి షాపు యజమానులపై కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో జిల్లా జోనల్ డిఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, ఈగల్ టీం అధికారులు, ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంగీత పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

- జూలై 31 వరకు గడువు, - ప్రిన్సిపాల్ ఎస్.నాగలక్ష్మి

**రాజమహేంద్రవరం, జూలై 08, మనం న్యూస్ :** విజయ శంకర ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాలలో 2025-26 విద్యాసంవత్సరానికి కర్ణాటక సంగీతం , గాత్రం, వాద్యం, నాట్యం, మృదంగం, డోల , శాస్త్రీయ నృత్య విభాగాలలో నాలుగు (4) సంవత్సరాల డిప్లొమా కోర్సులు మరియు రెండు (2) సంవత్సరాల సర్టిఫికెట్ కోర్సులు నిర్వహించ నున్నట్లు ప్రభుత్వ సంగీత పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. నాగలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలియచేసారు. ఆసక్తి కలిగిన విద్యార్థుల ఎంపికకు కర్ణాటక సంగీతం, డాన్స్, నాట్యం తదితర విభాగాలలో ప్రతిభా ప్రదర్శన ఆధారంగా ఒక ఎంపిక పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. సర్టిఫికెట్ కోర్సులో చేరే విద్యార్థులు జూలై 1 నాటికి 10 సంవత్సరములు, డిప్లొమా కోర్సులో చేరే విద్యార్థులు జూలై 1 నాటికి 15 సంవత్సరాలు నిండి ఉండాలన్నారు. సర్టిఫికెట్ , డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తు చేసుకునేందుకు తుది గడువు 2025 జూలై 31 వ తేదీ కాగా, అభ్యర్థులు తమ దరఖాస్తులు అప్పటి లోగా సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఫీజు వివరాలు: దరఖాస్తు రుసుము: రూ. 50/- , సర్టిఫికెట్ కోర్సు ప్రవేశ రుసుము: రూ. 1,600/- , డిప్లొమా కోర్సు ప్రవేశ రుసుము: రూ. 2,100/- మరిన్ని వివరాల కోసం సంబంధిత కార్యాలయాన్ని సంప్రదించవచ్చు. పూర్తి సమాచారం లేకపోతే క్రింద తెలిపిన ఫోన్ నంబరులో సంప్రదించాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం ఫోన్ నెంబర్ 0883-2421669 కు కార్యాలయ పని సమయంలో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5.00 గంటల లోగా సంప్రదించాలని సూచించారు.

# అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం






**రాజమహేంద్రవరం, జూలై 08, మనం న్యూస్ :** అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ రాజమండ్రి ఆధ్వర్యంలో 2025 - 26 కు సంబంధించి నూతన కార్యవర్గము ప్రమాణస్వీకారం ఘనంగా జరిగింది. స్థానిక మార్కండేయ స్వామి టెంపుల్ సమీపంలో ఉన్న లైన్స్ క్లబ్ లో నూతన కార్యవర్గం సమావేశం నిర్వహించారు. అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ గా వి. రవికుమార్, సెక్రటరీగా ఎస్.శేషు బాబు, కోశాధికారిగా జి. గిరీష్ కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. రాజమహేంద్రవరంలో అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ చేస్తున్న సేవలు అభినందనీయం అని పలువురు వ్యక్తులు పేర్కొన్నారు. 2008లో స్థాపించబడిన మా సంస్థ గడిచిన 17 సంవత్సరాల నుంచి పేదవారికి విద్య, వైద్యంలో అన్ని రంగాల్లోనూ అందిస్తున్నామని, ఎవరైనా పేదవారు సహాయం కావాలంటే మా అలయన్స్ క్లబ్ ని సంప్రదించవచ్చని సెక్రెటరీ శేషు బాబు తెలిపారు. క్లబ్ అభివృద్ధి కోసం తమ సర్వ శక్తుల ప్రయత్నం చేస్తామని, పేదవారి కోసం తమ సేవలో నిరంతరం కొనసాగుతూనే ఉంటాయని నూతనంగా నియమితులైన ప్రెసిడెంట్ : వి.రవి కుమార్, సెక్రటరీ : ఎస్. శేషుబాబు ట్రెజరర్ : జి.గిరీష్ కుమార్ (గుప్తా) తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ గెస్టుగా పెంకె గోవిందరాజు, స్పెషల్ గెస్ట్ గా కె బుచ్చిరాం, ఇన్స్టాలేషన్ ఆఫీసర్ కె. కుమారి, ఇండక్షన్ ఆఫీసర్ కె వి సత్యనారాయణ, టీ వరలక్ష్మి, ఎం మాధవరావు, ఎం వాణిశ్రీ, వాకా శ్రీనివాసరావు, క్లబ్ అడ్వైజర్ సిహెచ్ త్రినాథ్ మరియు క్లబ్ మెంబర్స్ పాల్గొన్నారు.

# వైయస్సార్ జన్మదిన వేడుకల్లో పాల్గొనడం నా అదృష్టం

### పోడూరు మండల వైయస్సార్సీపి అధ్యక్షులు పిల్లి నాగన్న.



**పోడూరు జులై 8 మనం న్యూస్** : దివంగత నేత, వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని పోడూరు మండలం వైఎస్ఆర్సిపి అధ్యక్షులు పిల్లి నాగన్న తెలియజేశారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను నియోజకవర్గ ప్రధాన గ్రామం ఆచంట గ్రామంలో అత్యంత అంగరంగ వైభవంగా జరిపించారు. ఈ వేడుకలో పాల్గొన్న పిల్లి నాగన్న వైయస్సార్ చిత్రపటానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం కేకును కట్ చేసి రాష్ట్ర మాజీ గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీరంగనాథరాజు తనయుడు, వైఎస్ఆర్సిపి యువ నాయకుడు చెరుకువాడ వెంకట నరసింహారాజు ( నరేష్)కి కేకు తినిపించారు. ఈ సందర్భంగా పోడూరు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు పిల్లి నాగన్న మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిన్న వయసులోనే రాజకీయాలలోకి ప్రవేశించి ఎమ్మెల్యేగా ఎంపీగా పిసిసి అధ్యక్షునిగా, ముఖ్యమంత్రిగా బడుగు బలహీన వర్గాలకు చెందిన పేద ప్రజల అభ్యున్నతికి, వారి అభివృద్ధికి సంక్షేమానికి ఎంతో పాటు పద్దారని తెలిపారు. ఈ దేశంలోనే ముఖ్యమంత్రిగా పరిపాలన చేయడంలో ఇతర ముఖ్యమంత్రులకి ఆదర్శవంతంగా నిలిచి మనసున్న ముఖ్యమంత్రిగా ప్రశంసలు అందుకున్నారని తెలియజేశారు, తన సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజల గుండెల్లో ఇప్పటికీ స్థిరస్థాయిగా నిలిచిన వైయస్ రాజశేఖర్ రెడ్డి చిరస్మరణీయుడని కొనియాడారు. అలాంటి ముఖ్యమంత్రి తనయుడు మరో సంక్షేమ ప్రదాత, నీతి నిజాయితీకి నిలువెత్తు రూపం లాంటి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో నేడు పనిచేయడం తనకు గర్వంగా ఉందని అన్నారు. నేడు కూటమి ప్రభుత్వ పరిపాలనలో సంక్షేమానికి అభివృద్ధికి దూరమై అలమటిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు 2029లో వైయస్సార్సీపి విజయకేతనం ఎగరవేసి మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన దగ్గర నుంచి మంచి రోజులు మొదలు కాబోతాయని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో టిబి వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లు పంపిణీ




**పాలకొల్లు, జూలై 8,మనం ప్రతి నిధి :** లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఎం నవ్య జీవన్ ఆధ్వర్యంలో ఆశా దే కార్యక్రమంలో టిబి ముక్తి భారత్ అభియాన్ ప్రోగ్రాం లో రోటరీ క్లబ్ పాలకొల్లు అధ్యక్షులు డాక్టర్ కోసూరి రామకృష్ణ ఆనందరాజు సహకారంతో 20 మంది టీబీ వ్యాధిగ్రస్తులకు నిక్షయమిత్ర పోషకాహార కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆనందరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో టీబి వ్యాధిగ్రస్తులు సరైన అవగాహన లేక మందులు సక్రమంగా వాడక. వ్యాధిని తీవ్ర స్థాయికి తెచ్చుకుని ప్రాణాపాయానికి గురవుతున్నారని. టిబి మందులతో పాటు సరైన పోషకాహారం తీసుకుంటే వ్యాధి నుంచి బయట పడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా టిబి. లెప్రసీ. ఎయిడ్స్ కంట్రోల్ అధికారి డాక్టర్ కె.రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు. తే మడపడుట .సాయంత్రం వేళ జ్వరం వచ్చుట ఆకలి మందగించుట. బరువు తగ్గుట. తదితర లక్షణాలు ఉంటే వెంటనే దగ్గరలో ఉన్న ఆశ ఏ ఎన్ ఎం ను సంప్రదించి తెమడ పరీక్షలు చేయించుకుంటే వ్యాధి నిర్ధారణ అయినచో ఆరు నెలలకు మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని. వాటితో పాటు ఆరు నెలలు వెయ్యి రూపాయలు చొప్పున పోషకాహార నిమిత్తం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వీటితో పాటు స్వచ్ఛంద సంస్థల ద్వారా అదనపు పోషకాహారం అందించడం జరుగుతుందని. ఇందులో భాగంగా రోటరీ క్లబ్ పాలకొల్లు అధ్యక్షులు డాక్టర్ ఆనంద రాజు గారి ఆధ్వర్యంలో పోషకాహారం అందించడం సంతోషకరమని రోటరీ క్లబ్ టీం ని అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి పోతాబత్తుల సత్యనారాయణ. కోశాధికారి గన్నబత్తుల శ్రీనివాస్. రాపాక రత్నం రాజు. డి పి సి. ఆర్. విద్యానంద్. ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు. పీహెచ్ఎన్ పి. ఎలిజిబెత్. సూపర్వైజర్ ఎస్ కె అమలేశ్వరరావు. కె సత్తిబాబు. ఎం.సాయి కుమార్. పి. సత్యనారాయణ. బి. లక్ష్మీనారాయణ. ఏ ఎన్ ఎం లు. ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్‌క్రాస్ మార్గదర్శిగా 278 బంగారు కుటుంబాల్లో వెలుగులు

### – రెడ్‌క్రాస్ చొరవ ప్రతిఒక్కరికీ స్ఫూర్తిదాయకం
### – పారిశ్రామిక సంస్థలు, వ్యాపారవేత్తలు, ఎన్నారైలు పెద్దఎత్తున ముందుకు రావాలి
### – బంగారు కుటుంబాలకు మార్గదర్శకులై బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలి
### – జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ జూలై 8 మనం ప్రతినిధి** : పేదరికం సమూల నిర్మూలన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రారంభించిన పీ4 విధానంలో మేము సైతం భాగమవుతామంటూ రెడ్‌క్రాస్ ఎన్‌టీఆర్ జిల్లా కమిటీ 278 బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు ముందుకొచ్చిందని.. ఈ స్ఫూర్తితో మరిన్ని పారిశ్రామిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్నారైలు తదితరులు బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. రాజరాజేశ్వరిపేటకు చెందిన 278 కుటుంబాలను దత్తత తీసుకొని ఆ కుటుంబాల ఉన్నతికి మార్గదర్శిగా వ్యవహరిస్తామని.. సుసంపన్న, ఆరోగ్య, ఆనంద ఆంధ్ర సాకారానికి కృషిచేస్తామంటూ ప్రతిజ్ఞ పత్రాన్ని జిల్లా కమిటీ ఛైర్మన్ డా. జి.సమరం, కమిటీ సభ్యులతో కలిసి మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా ఎప్పుడూ లేని విధంగా పేదరికాన్ని సమాజం నుంచి దూరం చేయాలనే గొప్ప లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతతో రాష్ట్ర ప్రభుత్వం పీ4 విధానాన్ని తీసుకొచ్చిందని, . బంగారు కుటుంబాలకు బాసటగా నిలిచేందుకు ముందుకు రావాలని ఇచ్చిన పిలుపునకు రెడ్‌క్రాస్ స్పందించడం ఎంతో ఆనందాన్నిస్తోందని పేర్కొన్నారు. పేదరికం లేని సమాజ నిర్మాణానికి ఓ మంచి అడుగు వేసి ఏకంగా 278 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్న రెడ్‌క్రాస్‌కు హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. బంగారు కుటుంబాల్లోని పిల్లలకు నాణ్యమైన విద్య, అవసరమైన వారికి వైద్య సేవలు అందించేందుకు రెడ్‌క్రాస్ కృషిచేయనుందని వివరించారు. కెరీర్ పరంగా ఉన్నత స్థానాలు పొందేలా నైపుణ్యాభివృద్ధికి, సుస్థిర ఉపాధి కల్పనకు కూడా సంస్థ చేయూతనిస్తుందన్నారు. రెడ్‌క్రాస్ చొరవ ప్రతిఒక్కరికీ ఆదర్శనీయమని.. ఈ స్ఫూర్తితో మరిన్ని సంస్థలు, వ్యక్తులు ముందుకొచ్చి బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని పేదరిక నిర్మూలన మహా యజ్ఞంలో భాగం కావాలని కోరారు. పీ4 విధానం అమల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఒక సచివాలయం పరిధిలోని అన్ని బంగారు కుటుంబాలను లేదంటే ఒక మొత్తం మండలాన్ని కూడా దత్తత తీసుకోవచ్చని పేర్కొన్నారు. జిల్లాలో 86 వేల బంగారు కుటుంబాలు ఉన్నాయని.. ఇప్పటికే 400 మందికి పైగా మార్గదర్శులు ముందుకొచ్చారని.. పేద కుటుంబాలను మార్గదర్శులు తమ కుటుంబాలుగా భావించి ఆ కుటుంబాలను పేదరికం నుంచి బయటపడేందుకు కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా కమిటీ వైస్ ఛైర్మన్ డా. వెలగా జోషి, కార్యదర్శి ఇ.చిట్టిబాబు పాల్గొన్నారు.

# చంద్రబాబు ఎన్నడు ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన గీత కార్మికులకు అన్యాయమే జరిగింది

### –.కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి.




**ఆచంట జూలై 8 మనం న్యూస్ :** నారా చంద్రబాబు నాయుడు ఎన్నడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యత చేపట్టిన కల్లుగీత కార్మికులకు న్యాయం చేయలేదని అన్యాయమే జరిగిందని ఆంధ్ర ప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి జుత్తిగ నరసింహమూర్తి అన్నారు మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయం వద్ద బొంతు శ్రీనివాస్ అధ్యక్షతన గీత కార్మికుల సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వ హయాంలో పోరాడి సాధించుకున్న కల్లుగీత ఆర్థిక కార్పొరేషన్ను మూతవేశారని ఆందోళన వ్యక్తం చేశారు 2017 లో ఎక్స్గ్రేషియా రద్దు చేశారని ఆయన గుర్తు చేశారు కిస్తీలు చెట్టు పన్ను రద్దు గీత కార్మికులకు చెట్టుపై హక్కు లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు గీత కార్మికులను ఆదుకోకపోగా పోరాడి సాధించుకున్న హక్కులను అధికార బలం ఉందని అహంతో కలం పోటుతో రద్దు చేశారని దియబెట్టారు కూటమి సంవత్సర పాలనలో గీత కార్మికులకు ఒరిగిందేమీ లేదని జుత్తిగ అన్నారు గీత కార్మికులకు వాగ్దానాలు మాత్రమే మిగిలాయని మద్యం సిండికేట్లకు అధిక లాభాలు చంద్రబాబు చేకూర్చిందని ఆయన అన్నారు చంద్రబాబు ఎప్పుడు ముఖ్యమంత్రిగా అధికారంలో ఉన్న అక్రమ బెల్ట్ షాపులు కల్తీ మద్యం వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా ఉంటుందన్నారు ఈత కార్మికులు పడుతున్న కష్టాలు కల్లు అమ్ముడు అవ్వక ఆర్థిక ఇబ్బందులు గీత కార్మికులు ఎదుర్కొంటున్నారని ఏ ప్రభుత్వ హయాంలోనూ చూడలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు ప్రభుత్వ పెద్దల అండ లేకుండా జిల్లా వ్యాప్తంగా 4000 రాష్ట్రవ్యాప్తంగా 70 వేల బెల్టు షాపులు నడుస్తున్నాయా అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు స్పిరిట్ రసాయనాలు కలిపి రంగు కలిపి కల్తీ మద్యం దాదాపు అన్ని జిల్లాల్లోనూ ప్రభుత్వం అండ లేకుండా ఏరులై పారుతుందా అని ఆయన ప్రశ్నించారు గీత కార్మికుల కష్టాలు బాధలు విన్నవించుకునేందుకు ఈనెల 14న జిల్లా కలెక్టర్ వద్దకు మోకులు ధరించి గీత కార్మికులు తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు రాష్ట్ర సహాయ కార్యదర్శి బొక్క చంటి మాట్లాడుతూ ఆదుకోకపోయినా ప్రాణాలకు తెగించి వృత్తి చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారని అన్నారు చరిత్రలో ఏ ప్రభుత్వం హయాంలోనూ గీత కార్మికులు కు అన్యాయం జరగలేదని ఆయన గుర్తు చేశారు మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా వృత్తిని ఆధునీకరించి అభివృద్ధి చేయాల్సింది పోయి ఉన్న ఉపాధిని దారుణంగా దెబ్బతీస్తున్నారని అన్నారు ఈ సమావేశంలో గుబ్బల రామస్వామి జక్కం శెట్టి సత్యనారాయణ బండి సత్యనారాయణ కేత నాగార్జున బరిసెట్టి నాగేశ్వరరావు పెచ్చెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమమైన నాయకత్వ లక్షణాలు ఎబివిపి తో సాధ్యం

### – జాతీయత ఊపిరిగా జాతీయ పునః నిర్మాణమే లక్ష్యంగా విద్యార్థి పరిషత్



**రాజమహేంద్రవరం, జూలై 08, మనం న్యూస్** : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాజమండ్రి శాఖ ఆధ్వర్యంలో జులై 9 ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ ( జాతీయ విద్యార్థి దినోత్సవం) సందర్భంగా 1500 మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విబాగ్ కన్వీనర్ సత్యసాయి మాట్లాడుతూ జాతీయత ఊపిరిగా జాతీయ పునః నిర్మాణమే లక్ష్యంగా చేసుకుని విద్యార్థి పరిషత్ గత 77 సంవత్సరాలుగా దేశం కోసం విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్యారంగ సమస్యల మీద నిరంతరం పోరాడుతూ ఉంది. సాధారణ కార్యకర్తలను సైతం ఉత్తమమైన నాయకత్వ లక్షణాలుగా తయారు చేయగల సంస్థ ఏదైనా ఉందంటే అది కేవలం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మాత్రమే అని అన్నారు వివేకానందుని మాటలని స్ఫూర్తిగా జ్ఞానశీల ఏకతలే ప్రత్యేకతలుగా చేసుకుని ప్రతి ఒక్క విద్యార్థినిలో దేశభక్తిని పెంపొందించేలా విద్యార్థి పరిషత్ పనిచేస్తుందన్నారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన వీరుల త్యాగాలను ఆదర్శంగా చేసుకుని నిత్యం కూడా జనంలోనీ జ్యోతులుగా జాతి కోసం వెలుగగా అనునిత్యం పని చేసేది అఖిల భారత విద్యార్థి పరిషత్ మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ మరియు బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగేంద్ర పాల్గొని కార్యక్రమాన్ని ముందుకు నడిపించారు. రాజమండ్రి జిల్లా కన్వీనర్ రాఘవ, రాజమండ్రి పార్లమెంట్ కో కన్వీనర్ పడాల నాగరాజు , సతీష్,లలిత్ ,రవీంద్ర, శివమణి, గోపి, పూర్ణ, అనూష తదితర కార్యకర్తలు పాల్గొన్నారు



# 10న శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారికి శాఖంబరి అలంకరణ

### సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ వెల్లడి



**భీమవరం, జూలై 8,మనం బ్యూరో :** పశ్చిమ గోదావరి జిల్లా. భీమవరం పట్టణం లో వేంచేసి ఉన్న, ప్రముఖ ఇలవేలుపు ఆరాధ్య దైవం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థాన%శీ% నందు జులై 10వ తేదీ అనగా గురు వారం ఆషాడ పౌర్ణమి సందర్భంగా..దేవస్థానం,మరియు దాతలు, భక్తుల సహకారం తో వివిధ రకముల పండ్లు, కూరగాయలతో శాఖంబరి.గా వివిధ మహిళా సేవ సమూహాలు. మరియు విజయవాడ కు చెందిన నిపుణులు సహకారం తో ఘనంగా అలంకారం నిర్వహించనున్నామని అని, ఆరోజున అందరూ శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారిని శాఖంబరి..గా. దర్శనం చేసుకొని అమ్మ అనుగ్రహం తో అన్న పానాలకు లోటు లేని జీవితం పొందాలని ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మ శ్రీ మద్దిరాల మల్లికార్జున శర్మ తెలియచేసారు.. అందుకు%ఞ% తగ్గట్టుగా అందరి సహకారం తో. అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ తెలియచేసారు..

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు వెళ్లే సిమెంట్ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.



**జగ్గంపేట/గండేపల్లి జులై 8, మనం న్యూస్** : జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం జెడ్ రాగం పేట గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 30 పడకల ఆసుపత్రికి వెళ్లే రోడ్డుకు జాతీయ రహదారి నుండి ఆరోగ్య కేంద్రం వరకు 60 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు పనులను జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గంపేట లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పరికల ఆసుపత్రిగా జెడ్ రాగం పేటలో సకల సౌకర్యాలతో నిర్మించడం జరిగిందని జాతీయ రహదారి నుండి ఆసుపత్రికి వెళ్లే రోడ్డు యుద్ధ ప్రాతిపదికిన 60 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్ నిర్మాణం పలు జరుగుతున్నాయని ఎక్కడ రాజీ పడకుండా పూర్తి నాణ్యతతో రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆదేశించామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, అడబాల భాస్కరరావు, కందుల చిట్టిబాబు, మారిశెట్టి భద్రం, జాస్తి వసంత్, బొల్లం రెడ్డి రామకృష్ణ, యర్రంశెట్టి బాబ్జి, అడబాల ఆంజనేయులు, దాపర్తి సీతారామయ్య, కందుల కొండయ్య చౌదరి, కురుకూరి వీర వెంకట చౌదరి, దాపర్తి సీతారామయ్య, కంటే సురేంద్ర, డి ఈ ఉమాశంకర్, జేఈ నారాయణమూర్తి, డాక్టర్ ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే ప్రజలు సంతృప్తి చెందేలా అభివృద్ధి సంక్షేమ పథకాలు

### మాజీ ప్రభుత్వ విప్ అంగర





**పాలకొల్లు, జూలై 8,మనం ప్రతినిధి :** కూటమి ప్రభుత్వము తోనే ప్రజలందరికీ సంతృప్తి చెందేల అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతున్నాయని మాజీ ఎమ్మెల్సీ, మాజీ ప్రభుత్వ విప్ అంగర రామ్మోహన్ అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం దిగమర్రు, కొత్తపేట గ్రామాల్లో కాబోయే ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్ తో కలిసి ఇంటింటికి తిరిగి పరిపాలన గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు గురించి కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకు లు పెచ్చెట్టి చంద్రమౌళి, మండల టిడిపి అధ్యక్షుడు పాముల రజిని కుమార్, ఆ యా గ్రామా ల టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చేబ్రోలులో వైయస్76వ జయంతి వేడుకలు



**గొల్లప్రోలు, జూలై 8 మనం న్యూస్ :** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలు మంగళవారం చేబ్రోలు లో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి గొల్లప్రోలు జడ్పీటీసీ వులవకాయల నాగలోవరాజు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పుప్పాల బాబులు, సర్పంచ్ దొండపాటి లోవతల్లి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జోహార్ వైఎస్సార్ అంటూ నినాదాలు చేశారు. బడుగు, బలహీన వర్గాలకు వైఎస్సార్ చేసిన సేవలను గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కు అందరు కృషి చేయాలని జడ్పీటీసీ నాగలోవరాజు సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు తుమ్మలపల్లి ఈశ్వరరావు, ఇసరపు రామకృష్ణ, వార్డు సభ్యులు ఓరుగంటి ప్రసాద్,సోమరౌతు సూర్యనారాయణ, దేవర కృష్ణ, చల్లా విష్ణు, జిల్లా నాయకులు కర్రి రాంబాబు, మండల మహిళా అధ్యక్షురాలు కండవల్లి జ్యోతి, విద్యా కమిటీ మాజీ చైర్మన్ లు వులవకాయల రాంబాబు, పార్టీ సీనియర్ నాయకులు మల్లిపూడి గంగాధర్, సూరిబాబు, ఓరుగంటి రవి, మంగం అర్జున్, నూజివీడు నాగేశ్వరావు, వులవల మణికంఠ, బదిరెడ్డి కృష్ణ, బండారు బాబ్జి, సోమరౌతు అప్పన్నదొర తదితరులు పాల్గొన్నారు.

# పది గంటల పని దినం పెంపును రద్దు చేయాలి



**పెనుగొండ జులై 8 మనం న్యూస్ :** నేడు జరిగే అఖిలభారత కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని సిద్ధాంతం పిహెచ్సి ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు కంకిపాటి లక్ష్మి కుమారి పిలుపు ఇచ్చారు. సిద్ధాంతం పిహెచ్సి లో పీహెచ్ఎన్ కే వెంకటలక్ష్మి కి మంగళవారం సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం లేబర్ కోడ్స్ రద్దుకు, కార్మిక సమస్యలు పరిష్కారం కోసం జరిగే ఈ సమ్మెలో ఆశా వర్కర్లు అందరూ పాల్గొనాలన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రమాదకరమైన 4 లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు పోరాటం ఆపేది లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 10 గంటల పని దినం పెంపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అధిక ధరలు అరికట్టాలని ఆశాలకు పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఆశాలకు 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, గత ఒప్పంద జీవోలను అమలు చేయాలన్నారు. నియామకాలను ప్రభుత్వమే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, సిఐటియు నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన రాష్ట్ర నాయకులు డా. శ్యామ్ చంద్ర శేషు పాల్నాటి బాబ్జి





**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 8(మనం న్యూస్)** : మంగళవారం శ్రీనివాసపురం గ్రామంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో భాగంగాటీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు వైఎస్ఆర్సిపి జెడ్పిటిసి పొల్నాటి బాబ్జి సర్పంచ్ యడ్లపల్లి రాధిక ఉప సర్పంచ్ పొల్నాటి శ్రీనివాస్ ఎంపిటిసి జజ్జవరపు తాతారావు మండల రైతు అధ్యక్షులు ఎలికే ప్రసాద్ ఎలికే తాతారావు తో కలిసి మొక్కలు నాటిన రాగాని శ్రీనివాసరావు క్లస్టర్ ఇంచార్జ్ టీడీపీ తాళ్లూరి వెంకటేశ్వరరావు మనెల్లి రమేష్ పాల్గొన్నారు

మనం

బుధవారం 09 - 07 - 2025

## తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని సంతకం చేసిన మహానేత వైయస్సార్ : జడ్పీటీసి పెద్దిరాజు, సర్పంచ్ సువర్ణ రాజు, ఎంపీపీ సుమంగళి సాగర్, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు పిల్లి నాగన్న.

పోడూరు గ్రామం లో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు

వాడవాడల వైఎస్ఆర్ విగ్రహాలకు ఘన నివాళులు.

పలు సహాయక కార్యక్రమాల్లో వైసీపీ శ్రేణులు.



**పోడూరు జులై 8 మనం న్యూస్ :** ప్రజా సంక్షేమానికి కొత్త నిర్వచనం.. పేదవాడి జీవితానికి భరోసా.. తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని సంతకం చేసిన మహానేత, మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని వైసిపి పోడూరు మండల జడ్పిటిసి సభ్యులు గుంటూరి పెద్దిరాజు, సర్పంచ్ సువర్ణ రాజు, ఎంపీపీ సుమంగళి సాగర్, మండల అధ్యక్షులు పిల్లి నాగన్న అన్నారు.మండలంలో ప్రతి గ్రామంలో వాడవాడలా అత్యంత వైభవంగా వైయస్సార్ 76వ జయంతి వేడుకలను నిర్వహించారు.డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల అభ్యున్నతి, పేదల సంక్షేమం, మహిళా సాధికారత, విద్యార్థుల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రిగా వైఎస్ఆర్ చేపట్టిన కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని, రైతులకు ఉచిత విద్యుత్ , విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, పేదలకు ఆరోగ్యశ్రీతో ఉచిత వైద్యం,108 సేవలు, రూ.2 కే కిలో బియ్యం, రైతుల పొలాలను తడిపేందుకు జలయజ్ఞం వంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానాయకుడు వైఎస్ఆర్ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి సీనియర్ నాయకులు రుద్రరాజు శివాజీ రాజు, పోడూరి సాయిబాబా, పోలవరం సర్పంచు పద్మనాభ రాజు, మిని మించిలి పాడు సర్పంచ్ రామన వీర్రాజు,బండి సుబ్బరాజు, గంటా నాగరాజు, గంటా గిరిబాబు,గెడ్డం భాస్కరరావు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి



**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 8(మనం న్యూస్) :** దివంగత నేత ప్రియతమ నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి జంగారెడ్డిగూడెం గంగానమ్మ గుడి దగ్గరలో ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద పట్టణ అధ్యక్షులు కర్పూరం గవరయ్య (గుప్త )మండల అధ్యక్షులు ఓరిగంటి నాగేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి బత్తిన నాగలక్ష్మి మున్సిపల్ చైర్ పర్సన్ పోల్నాటి బాబ్జి జడ్పిటిసి ఉభయగోదావరి జిల్లాల బూతు కమిటీ కోఆర్డినేటర్ బివిఆర్ చౌదరి వైసీపీ నాయకులు మేడవరపు విద్యాసాగర్ మండవల్లి సోంబాబ ముప్పిడి వీరాంజనేయులు మున్సిపల్ వైస్ చైర్మన గురజాల పార్ధసారథి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మాజీ జెడ్పిటిసి ముప్పిడి శ్రీను అయినాల వెంకటరమణమూర్తి ఏలూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శులు చింత అనిల్ కుమార్ గౌడ్ ఏలూరు జిల్లా బూతు కమిటీ కన్వీనర్ షేక్ అక్బర్ చింతలపూడి నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు చలమాల శ్రీను పిపిఎన్ చందర్ రావు చిటికెల అచ్యుతరామయ్య వామిశెట్టి హరిబాబు మాజీ పట్టణ మండల అధ్యక్షులు కౌన్సిలర్లు నెకూరి కిషోర్ ఉగ్గం దుర్గాప్రసాద్ సంకు సురేష్ ఎల్విఆర్ తడికి మల్ల మురళి నేట్రు సుబ్బలక్ష్మి కో ఆప్షన్ సభ్యులు వెంప ఐజి సర్పంచులు మండల నాయకులు కోట వెంకటేశ్వరరావు కుర్రు రవి నిమ్మ గున్నాధ రెడ్డి పళ్ళ గంగాధర్ రావు కనిగళ్ళ ప్రసాద్ నులకని సూర్యచంద్రం బుడేకుల పాపారావు నాగిరెడ్డి కటారి నారాయణ మల్లెనిడి బాబి కనపర్తి రాజేష్ వరద సత్యనారాయణ వైసిపి నాయకులు బత్తిన చిన్న జెట్టి ఆదిత్య కాసర బన్నీ రెడ్డి చిప్పాడ వెంకన్న కంచర్ల విష్ణు పంది రాజా నేట్రుగణేష్ షేక్ జిలాని షేక్ అమీర్ మహమ్మద్ హాఫీజ్ గంజి వినోద్ పెసర గంటి త్రిమూర్తులు మేక సుబ్రహ్మణ్యం పాల్గొన్నారుజి చైర్మన్ గారు నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు మహిళలు అభిమానులు అందరూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని పూలమాలవేసి ఘన నివాళులర్పించారు అనంతరం కేక్ కటింగ్ చేసి పేదలకు దుప్పట్లు చీరలు పంపిణీ చేసి అన్న సమారాధన చేశారు ఈ కార్యక్రమం నూతన అధ్యక్షులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం విజయవంతమైనందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబం ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు

## ఘనంగా దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు

కొత్తపేట నియోజకవర్గ బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి.

వినూత్నంగా ఆర్టీసీ బస్సు ఎక్కి బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రయాణికులకు వివరించిన జిల్లా అధ్యక్షులు జగ్గిరెడ్డి.








**రావులపాలెం జూలై 08 మనం న్యూస్ :** దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా రావులపాలెం కాపుల కళ్యాణ మండపంలో జరిగిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అమలాపురం పార్లమెంటరీ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు సిరివరపు శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులకు సన్మాన కార్యక్రమం చేపట్టి పూలమాలలు వేసి రైతులచే వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కేక్ కట్ చేయించారు. అనంతరం రైతులకు, వృద్ధులకు దుస్సాలువాళతో సన్మానం చేసి పళ్ళు పంపిణీ కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు నియోజకవర్గ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మత్తు నిద్రపోతూ ఉందని, రైతు పండించిన ధాన్యానికి సరైన గిట్టుబాటు ధర ఇవ్వడం లేదని, ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా 19 లక్షల 64 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం బకాయిలుగాను సుమారు వెయ్యాబై కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉందన్నారు. సోషల్ మీడియాలో పెట్టే పోస్టులు పై సుప్రీంకోర్టు ఒక జడ్జిమెంట్ ఇచ్చి, కొన్ని విధి విధానాలు ప్రకటించారు. ఎవరు పడితే వారిని రెండు బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నామని కేసులు పెడతామని జైల్లో పెడతామంటే కుదరదని ఇది నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. ఈ సంవత్సర కాలంలో బూటకపు హామీలు ఇచ్చి గద్దెనిక్కారో, కనీస కార్యక్రమాలు చేపట్టకుండా కక్ష సాధింపు చర్యలు చేస్తూ పరిపాలన సాగిస్తున్నారన్నారు. 45 రోజులు కార్యక్రమాలకు గాను మొదటగా బాబు షూరిటి మోసం గ్యారెంటీ సంబంధించి లోగోను క్యూఆర్ కోడ్ ను ఆవిష్కరిస్తున్నాము. ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వైసిపి గ్రూపులో జాయిన్ అయ్యి మీ నిర్ణయాన్ని తెలియజేయవచ్చున్నారు. తూటా అయినా, లాటి అయినా ముందు మా మీద పడిన తర్వాతే మిగిలిన వారి మీదకు వస్తుందని, అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జిల్లా అధ్యక్షుడిగా ఏడుకు ఏడు సీట్లు గెలిపించి వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా చేసే వరకు కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్టీ పరిశీలకు రాలు జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ కోనసీమలో ఏ జెండా అయితే రెపరెపలాడుతుందో అదే జెండా ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికి

మెప్మా ప్రత్యేక చర్యలు

మూడేళ్ల కాలపరిమితి నిబంధన తొలగింపు ఆర్పీలు హర్షం

15 వ ఎగ్జిక్యూటివ్ సమావేశం






**విజయవాడ జులై 8 (మనం ప్రతినిధి) :** మహిళల ఆర్థిక అభివృద్ధికి మెప్మా అనేక చర్యలు చేపడుతుందని పట్టణాభివృద్ధిశాఖ ప్రధాన కార్యదర్శి ఎస్. సురేశ్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం తాడేపల్లిలోని మెప్మా కార్యాలయంలో మిషన్ డైరెక్టర్ ఎన్. తేజ్ భరత్ తో కలిసి సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెప్మా ఆర్పీలు వీరిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పూర్వ ప్రభుత్వంవిధించిన మూడు సంవత్సరాల పద్ధతి ఉత్తర్వులను ప్రస్తుత కూటమి ప్రభుత్వం రద్దు చేయడం ద్వారా ఉద్యోగ భద్రత లభించిందని వారు తెలిపారు. ఇకపై ధైర్యంగా విధులు నిర్వహిస్తూ మహిళల ఆర్థికాభివృద్ధిలో మెరుగైన ఫలితాలు చూపిస్తామని ఆర్పీలు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం 15వ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఛైర్మన్, పట్టణాభివృద్ధిశాఖ ప్రధాన కార్యదర్శి ఎస్. సురేశ్ కుమార్ మాట్లాడుతూ పి ఫోర్ పథకం ముఖ్య ఉద్దేశ్యం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న 20 శాతం అతి పేద కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేయడం అనే విషయాన్ని ప్రస్తావించారు. ఈ దిశగా ఆర్పీలు, మెప్మా సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఆర్పీలకు అందించిన ట్యాబ్‌లలో మెప్మా మహిళాకాశం యాప్ ఉపయోగించి వారు చేసే విధులు సులభతరం చేయడంపై సమీక్ష నిర్వహించారు. అలాగే, మెప్మా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఎమ్ ఎల్ సి సి మాడ్యూల్‌ను మెరుగ్గా వినియోగించుకోవాలని సూచించారు. దీని ద్వారా బ్యాంకులు మెప్మా సిబ్బంది లోన్ ఆమోద ప్రక్రియను ఆన్లైన్‌లో వేగంగా పూర్తి చేయవచ్చు. దీంతో ఫేక్ లేదా డూప్లికేట్ లోన్‌లను నిరోధించడం సాధ్యమవుతుంది అని తెలిపారు. ఈ సమావేశంలో మెప్మా విభాగానికి సంబంధించిన హ్యూమన్ రిసోర్స్ పాలసీ సమస్యలపై ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులతో చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

### డీఎస్పీ రవిచంద్ర ఆధ్వర్యంలో
## పలు ప్రాంతాలలో పోలీసుల సోదాలు



**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 8(మనం న్యూస్) :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఉన్న పలు కిరాణా పాన్ షాపుల లో తనిఖీలు చేశారు నిషేధిత గుట్కా సిగరెట్లు పేకలు స్వాదీనం చేసుకున్నారు కాలేజ్ ఆసుపత్రి ల వద్ద గుట్కాలు సిగరెట్లు విక్రయాలు నిషేధం పబ్లిక్ ప్రదేశాల్లో నో స్మోకింగ్ జోన్ లలో ధూమపాన మద్యపానం చేస్తే చర్యలు తప్పవు అన్నారు తనిఖీలలోపాల్గొన్న డీఎస్పీ రవిచంద్ర సిఐ వెంకట సుభాష్ ఎస్సై జబీర్ మున్సిపల్ కమిషనర్ వెంకట రమణ

## మహా నేతకు జయంతి వేడుకలు

నాలుగో వార్డు ఇన్చార్జి చిప్పాడ వెంకన్న ఆధ్వర్యంలో



**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 8(మనం న్యూస్) :** జంగారెడ్డిగూడెం నాలుగో వార్డు ఇంద్రి నగర్ కాలనీ కొత్తపేటలో వేచేసి ఉన్నాం దివంగత నేత ప్రియతమ నాయకుడు రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జెట్టి ఆదిత్య పళ్ళ వెంకటరమణ నేల పాల అనిల్ కొండా బత్తుల నరేంద్ర కావేటి భరత్ మద్దిపాటి శ్రీను మరపట్ల శ్రీను పోలుబోయిన గణేష్ కే అయ్యన్న జయవరపు ప్రవీణ్ తీయాల గణేష్ సురేష్ దున్న శివ జయంతి వేడుకల్లో పాల్గొని డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు జెట్టి ఆదిత్యమాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రజలకు మేలు జరిగే ఎన్నో సంక్షేమ పథకాలు అందజేశారని దానిలో భాగంగా ఆరోగ్యశ్రీ ఉచిత విద్యుత్తు రైతు రుణమాఫీ పేదలకు ఇల్లు పథకాలు అమలు చేసి చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచారని తెలియజేశారు అనంతరం జోహార్ వైయస్సార్ నినాదాలు చేశారు

### అధిక మైలేజీతో అత్యధిక లాభాలను
## అందించే మహీంద్రా ఫ్యూరియో 8




**గాంధీనగర్ జులై 8 మనం న్యూస్ :** మహీంద్రా అధునాతన ప్లాంటులో తయారైన ఫ్యూరియో 8 వాహనం, ఎల్సీవీ సెగ్మెంట్లో వివిధ అవసరాలకు అనుగుణంగా, ప్రధానంగా 4 టైర్ కార్గో, 6 టైర్ కార్గో అనే రెండు వేరియంట్లలో లభిస్తుంది. అత్యధిక లాభదాయకంగా ఉండేలా రూపొందించిన ఫ్యూరియో 8 అనేది తన విభాగంలోని మిగతా వాహనాలతో పోలిస్తే అత్యుత్తమ మైలేజీ, అత్యధిక పేలోడ్ సామర్థ్యాలు, సౌకర్యం, సదుపాయం, భద్రతకు పెద్ద పీట వేస్తూ అధునాతనమైన క్యాబిన్ తదితర ఫీచర్లతో లభిస్తుంది. ఈ విభాగంలో అసామాన్యమైన ప్రయోజనాలను, అత్యధిక లాభాలను అందించే విధంగా ఫ్యూరియో 8 రూపొందించబడింది. అందుకే 'ట్రక్ బద్లో, తక్దీర్ బద్లేగీ' (ట్రక్కును మార్చండి, భవిష్యత్తు మారుతుంది) అనే నినాదం దీనికి చక్కగా సరిపోతుంది. "అత్యధిక మైలేజీని పొందండి లేదా ట్రక్కును వాపసు చేయండి" అనే హామీతో ఆవిష్కరించిన కొత్త మహీంద్రా ఫ్యూరియో 8 శ్రేణి ఎల్సీవీ ట్రక్కుల శ్రేణి, ఈ కేటగిరీ వాహనాలను ఉపయోగించే మా కస్టమర్లు అత్యధిక నిర్వహణ లాభాన్ని ఆర్జించేందుకు ఉపయోగపడుతుంది. శ్రేష్ఠత, కస్టమర్లకు ప్రయోజనాలను చేకూర్చడంలో కొత్త ప్రమాణాలను సృష్టించే విధంగా ఈ కొత్త ట్రక్ సిరీస్ రూపొందించబడింది" అని మహీంద్రా గ్రూప్ యొక్క గ్రూప్ ఎగ్జిక్యూటివ్ బోర్డు సభ్యుడు, ప్రెసిడెంట్ (ట్రక్కులు, బస్సులు, సీఈ, ఏరోస్పేస్, డిఫెన్స్) వినోద్ సహాయ్ తెలిపారు.

## పశు వైద్యులు ఈదల శ్రీనివాస్ మృతి



**ఆలమూరు జూలై 08 మనం న్యూస్ :** వెటర్నరీ ఏపి నాన్ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు, ఆలమూరు మండలం పినపళ్ల గ్రామీణ పశు వైద్యాధికారి ఈదల శ్రీనివాస్ (61) మంగళవారం మృతి చెందారు. ఈయన గత కొన్ని రోజులుగా అనారోగ్యం తో రాజమహేంద్రవరం ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. శ్రీనివాస్ మండల పరిధిలో జొన్నాడ, గమ్మిలేరు, మూలస్థాన అగ్రహారం, పినపళ్ల, మడికి, చింతలూరు గ్రామాల్లో సుదీర్ఘకాలం పాటు పనిచేసే రైతుల నుంచి విశేష గుర్తింపు పొందారు. ఆయన పశువులకు చికిత్స అందించడంలో అందరి మన్ననలను అందుకున్నారు. అంతేకాదు ఆయన పని చేసే చోట సంబంధిత గ్రామీణ పశువైద్యశాలలను దాతల సహకారంతో అభివృద్ధిపరిచి తనదైన ముద్ర వేసుకున్నారు. అలాగే పలు సేవా కార్యక్రమాలు నిర్వహణకు ముందుండే వారు. ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. శ్రీనివాస్ మృతి పట్ల కొత్తపేట, మండపేట ఎమ్మెల్యేలు బండారు సత్యానందరావు, వేగుళ్ళ జోగేశ్వరరావు, కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు తదితర నేతలు, ఆలమూరు, మండపేట పశు సంవర్ధక శాఖ ఏడిలు డాక్టర్ అనిత, డాక్టర్ రామకృష్ణ, ఉద్యోగ సంఘాల నాయకులు సంతాపం తెలిపారు.

## 11కేజీల గంజాయి పట్టివేత

పోలీసుల అదుపులో ఇద్దరు నేరస్తులు

కేసు నమోదు.. రిమాండుకు తరలింపు

సీఐ తిప్పా గణేష్



**ధవళేశ్వరం, జూలై 08, మనం న్యూస్ :** అక్రమ గంజాయి తరలిస్తున్న సదరు ఇద్దరు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి 11 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు మంగళవారం ధవలేశ్వరం పోలీస్ స్టేషన్ సి.ఐ తిప్పా గణేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహా కిషోర్ ఆదేశాల మేరకు సౌత్ జోన్ డిఎస్పి భవ్య కిషోర్ ఆధ్వర్యంలో గంజాయి రవాణా కోసం ప్రత్యేక దృష్టి సారించగా రాజమహేంద్రవరం స్వరూప్ నగర్ కు చెందిన కనుమ రెడ్డి పవన్ కుమార్ మరియు కంబాల చెరువు చెందిన పోలేట్ సతీష్ అలియాస్ డింపు అను వాళ్లను వైజాగ్ ఏజెన్సీ ప్రాంతాల్లో 11 కేజీ ల అక్రమ గంజాయిని కొనుగోలు చేసి విక్రయించుట గాను ధవలేశ్వరం గ్రామం శివారు ప్రాంతాలక వద్దకు తీసుకురాగా ధవలేశ్వరం సిఐ, సిబ్బంది కలిసి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్దనుండి 11 కేజీల గంజాయి, రెండు మోటార్ సైకిల్ లు, రెండు సెల్ ఫోన్లు వెయ్యి రూపాయల నగదును స్వాధీనపరచుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా నేరస్థులను చాకచక్యగా పట్టుకున్న ధవలేశ్వరం పోలీస్ స్టేషన్ సిఐ గణేష్, ఎస్సై హరిబాబు మరియు సిబ్బందిని ఎస్పీ నరసింహ కిషోర్ అభినందించారు.

## మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో రైతుల పొలాల్లో పండ్ల తోటల పెంపకం.. వెంకటేశ్వర రావు ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో..



**పోలవరం, జులై 8 (మనం న్యూస్) :** పోలవరం మండలంలో ప్రగడపల్లి పంచాయతీ వింజరంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతుల పొలాల్లో పండ్ల మొక్కలు నాటినట్లు ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వెంకటేశ్వరరావు తెలిపారు. పోలవరం ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్ బాబు, ప్రగడపల్లి సర్పంచ్ కలుం బాపిరాజు ముఖ్య అతిథులుగా పాల్గొని వివిధ రకాల పండ్ల మొక్కలను నాటినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పోలవరం మండలంలో 2025 సంవత్సరానికి నూట ఇరవై ఎకరాలలో పండ్ల తోటలను పెంచడం జరుగుతుందని తెలిపారు. మంగళవారం వింజరంలో ఉపాధి హామీ కూలీలచే మామిడి, జీడిమామిడి, పామాయిల్, కొబ్బరి మొక్కలను నాటినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలవరం ఎంపీడీవో చెరుకూరి శ్రీనివాస్ బాబు, ప్రగడపల్లి సర్పంచ్ కలుం బాపిరాజు, ఎన్ఆర్ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ లు వరప్రసాద్,ప్రమోద్, బిజెపి నాయకురాలు బొరగం వెంకటలక్ష్మి, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## హెచ్ఐవి బాధితులు ఆరోగ్యంగా మెలగవచ్చు....

మానవతా ఆధ్వర్యంలో పౌష్టికాహారం పంపిణీ.



**పాలకొల్లు, జూలై 8,మనం ప్రతి నిధి :** సమాజంలో హెచ్ఐవి బాధితులు భయపడాల్సిన అవసరం లేదని మంచి పౌష్టికాహారం, వైద్యుల సూచించిన మందులను క్రమం తప్పకుండా వాడితే ఆరోగ్యవంతులుగా మెలుగుతారని పాలకొల్లు మానవతా డైరెక్టర్స్ కమిటీ చైర్మన్, డాక్టర్ కె ఎస్ పి ఎన్ వర్మ తెలిపారు. పాలకొల్లు పట్టణ కొత్తపేట ఆరోగ్య కేంద్రంలో మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవి బాధితులకు పౌష్టికాహార ప్యాకెట్లు, పలావ్ ఆహార పొట్లాలను దాతలు రేపాక ప్రవీణ్ భాను, కొమ్ముల మురళీకృష్ణ ఆర్థిక సహకారంతో అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన పంపిణీ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మానవతా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు బొక్క రమాకాంత్ మాట్లాడుతూ ప్రతినెలా సంస్థ ఆధ్వర్యంలో పౌష్టికాహారం అందజేయడంతో పాటు భవిష్యత్తులో శాశ్వతంగా ఉపయోగపడే ప్రాజెక్టును చేపడతామని తెలిపారు. దాత ప్రవీణ్ భానును సంస్థ ప్రతినిధులు సత్కరించారు. ఆయన మాట్లాడుతూ సంస్థ ద్వారా గత మూడు ఏళ్లుగా పౌష్టికాహారం అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యురాలు మణి చాగి,సంస్థ ముఖ్య ప్రతినిధులు ముత్యాల రామారావు, ముత్యాల శ్రీనివాస్, సంస్థ కార్యదర్శి ముత్యాల ప్రదీప్, కోశాధికారి వారధి వెంకటరమణ, ధనాని సూర్య ప్రకాష్, గుడాల హరిబాబు, బోళ్ల శ్రీనివాస్, సిద్ధాన్ని బాలశంకరం, బొక్క గంగాధర్, విన్నకోట వెంకటరమణ, గొర్రెల నాగబాబు, చిలుకూరి చిట్టి బుల్లెమ్మ, పాజిటివ్ పీపీ ఆర్ నోట్ ప్రతినిధులు శేష రాజ్యం, శశికళ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రావులపాలెం టౌన్ సీఐ ఆధ్వర్యంలో పాన్ - షాప్ ల తనిఖీలు

రావులపాలెం మండల పరిధిలో మత్తుపదార్థాలు, సిగరెట్, గుట్కా అమ్మకాలపై పోలీసుల తనిఖీలు.



**రావులపాలెం జూలై 08 మనం న్యూస్ :** రావులపాలెం టౌన్ సిఐ ఎం.శేఖర్ బాబు ఆధ్వర్యంలో వారి సిబ్బంది స్కూల్స్, కాలేజ్ లకు 100మీటర్ల దూరంలో గల పాన్ - షాప్ లు, బడ్డి షాపులలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ మధ్యకాలంలో చదువుకొనే విద్యార్థులను, యువతను టార్గెట్ చేస్తూ, మత్తు పదార్దాలు, పానీయాలు అందుబాటులో పెట్టి వారి జీవితాలను మత్తుకు బానిసలుగా చేస్తున్న తరుణంలో రావులపాలెంలో గల పలు షాపుల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో కొన్ని షాపుల్లో నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ మొత్తంలో స్టాక్ పెట్టిన సిగరెట్లు, గుట్కా, పాన్ మసాలాలను స్వాధీన పరుచుకుని షాపు యజమాను లకు ఫైన్ విధించారు. ఈ సందర్బంగా సీఐ శేఖర్ బాబు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలు స్కూల్, కాలేజ్ ల నుండి ఇంటికి చేరుకొంటున్న సమయాల్లో వారి ప్రవర్తన ఎలా ఉంటుంది, ఎటువంటి వ్యక్తులతో స్నేహం చేస్తున్నారో అనే విషయాలపై దృష్టిపెట్టి వారికి మంచి విషయాలను నేర్చుకొనేలా ప్రోత్సాహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ శేఖర్ బాబు తో పాటు టౌన్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మనం

బుధవారం 09 - 07 - 2025

## అల్ట్రాటెక్ సున్నపురాయి గనికి 5-స్టార్ రేటింగ్



**గాంధీనగర్ జూలై 8 మనం న్యూస్ :** సుస్థిర మైనింగ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్‌కు చెందిన 13 సున్నపురాయి గనులు 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్, గనుల మంత్రిత్వ శాఖ ద్వారా గుర్తింపు పొందాయి. రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఈ నెల 7న జరిగిన అవార్డు ప్రదానోత్సవంలో ఈ గుర్తింపులను ప్రకటించారు. ప్రతిష్టాత్మకమైన 5-స్టార్ గుర్తింపును గెలుచుకున్న గనుల్లో, ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లాలో ఉన్న అల్ట్రాటెక్ ఇంటిగ్రేటెడ్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్, బాలాజీ సిమెంట్ వర్క్స్‌లో భాగమైన బూదవాడ లైమ్‌స్టోన్ మైన్ ఒకటి. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, భారతదేశంలో అతిపెద్ద సిమెంట్, రెడీ-మిక్స్ కాంక్రీట్ కంపెనీ అయిన అల్ట్రాటెక్‌ను 2023%-%24 పనితీరు సంవత్సరానికి సుస్థిరమైన అభివృద్ధి మరియు నిర్వహణ దిశగా ఈ గనులు సాధించిన అత్యుత్తమ విజయాలకు గాను సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమానికి రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ కూడా హాజరయ్యారు.

## కూటమి పాలనలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు



**రావులపాలెం జూలై 08 మనం న్యూస్ :** మంగళవారం ఉదయం పొడగట్లపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు ఆదేశానుసారం మండల కూటమి నాయకులు ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం యొక్క పరిపాలన ఏ విధంగా



ఉందో తెలుపుతూ, గ్రామంలో సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయని ప్రజలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.ద

## పెద్దేవంలో ఘనంగా వైఎస్సార్ జయంతి



**తాళ్లపూడి, 8 జూలై (మనం న్యూస్ ) :** తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో స్వర్గీయ డా"వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి వేడుకలు సర్పంచ్ తిగిరిపల్లి వెంకటరావు,ఉప సర్పంచ్ తోట రామకృష్ణ ల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా కొవ్వూరు నియోజకవర్గం ఇంచార్జ్ తలారి వెంకటరావు పాల్గొని రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా 50 పేదలకు నూతన వస్త్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొలిశెట్టి నాగేశ్వరరావు, ఎంపీపీ జొన్న కూటి పోసిరాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు బట్టు సుబ్బారావు, నాయకులు కోడి గంగారావు, చాముకురి సత్యనారాయణ, యండపల్లి వీర వెంకట సత్యనారాయణ, నరాలశెట్టి వీర వెంకటరావు,యండపల్లి కృష్ణార్జునులు,నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు కవల నాగేశ్వరావు, నామన వెంకటేశ్వరావు,వార్డు మెంబర్లు పట్టపు స్వర్ణ కుమారి,కొయ్య మంగ,గెడ్డం వెంకటేష్, భారీ ఎత్తున యువత,నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సంక్షేమానికి పాలనకు ఆద్యుడు వైయస్సార్



**తాళ్లపూడి, 8 జూలై (మనం న్యూస్ ) :** తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామ సర్పంచ్ డాక్టర్ గండి రాంబాబు ఆధ్వర్యంలో దివంగత మహానేత డాక్టర్ వై యస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి కార్యక్రమం లో భాగంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలతో, తీన్మార్ డప్పులతో ఘన మైన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి అక్కడికి చేరుకున్న వైస్సార్ కుటుంబ శ్రేణులందరు ఒకరికి ఒకరు స్వీట్స్ పంపిణి చేసుకొన్నారు. అనంతరం ఎంపీటీసీ గుంటూ చిన్నబ్బాయి మాట్లాడుతూ అమహానుభావుడు చేసిన సంక్షేమ పాలనా మరెవ్వరికి సాధ్యం కాదు అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గండి రాంబాబు, ఎంపీటీసీ గుంటూ చిన్నబ్బాయి, వైస్సార్సీపి సీనియర్ నాయకులు గన్నిన రత్నజిరావు, కాకర్ల సుబ్బారావు, ఎల్లిన శ్రీనివాస్, సోషల్ మీడియా మర్లపూడి అచ్చిబాబు, అనిశెట్టి సూర్య చంద్రం మరియు వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఇసుక లారీ ఢీకొని వ్యక్తి మృతి





**ధవళేశ్వరం, జులై 08, మనం న్యూస్ :** ఇసుక లారీ ఢీకొని ఒక వ్యక్తి మరణించిన సంఘటన మంగళవారం ఉదయం ధవళేశ్వరం వాటర్ ట్యాంకులు వద్ద చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం ధవళేశ్వరం నుండి రాజమహేంద్రవరం వెళ్తున్న పువ్వుల లక్ష్మణ్ (36)ను రాజమహేంద్రవరం అర్బన్ పరిధి గాయత్రి ఇసుక ర్యాంపు నుండి రాజమహేంద్రవరం వైపు వస్తున్న ఏపీ 31 ఎక్స్ 7669 నెంబర్ గల ఇసుక లారీ వెనుక నుండి ఢీకొట్టడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందాడన్నారు. ధవళేశ్వరం సిఐ గణేష్ మాట్లాడుతూ పువ్వుల లక్ష్మణ్ వృత్తి రీత్యా పెయింటింగ్ వర్క్ చేస్తుంటాడని అతనికి భార్య, ఇద్దరు చిన్నార్లు ఉన్నారని పేర్కొన్నారు. పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించినట్లు పేర్కొన్నారు.

## అంకంపాలెం లో చేతి పంపుల పర్యవేక్షణ

### పాల్గొన్న ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్.వెంకట రామన్.



**ఆత్రేయపురం జూలై 08 మనం న్యూస్ :** మంగళవారం మండలం పరిధిలోని అంకంపాలెం గ్రామంలో ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్.వెంకట రామన్ పర్యటించారు. ఈసందర్భంగాగ్రామంలో ఉన్నా 30 చేతి పంపులను పర్యవేక్షణ చేయడం జరిగినది. ఈ పర్య వేక్షణలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ ల ద్వారా టెస్టులు చేయించి వారికి తగు సూచనలు జారీ చేసారు. ఈ కార్యక్రమములో పంచాయితీ కార్యదర్శి, కె.ఎస్.ఎన్.మూర్తి, గ్రేడ్-5 పంచాయితీ కార్యదర్శి, షేక్ అబ్దుల్ ఖాదర్ జిలాని, గ్రామ సచివాలయ సిబ్బంది ఉన్నారు

## కళాకారుల సంఘం అధ్యక్షునిగా నాగూర్ సాహెబ్





**తాడేపల్లిగూడెం,జులై8,మనం న్యూస్ :** రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షునిగా షేక్ నాగూర్ సాహెబ్ ఎన్నికయ్యారు. స్థానిక వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో మంగళవారం నిర్వహించారు. సమావేశానికి సూరంపూడి వెంకటరమణ అధ్యక్షత వహించారు. ఉపాధ్యక్షులుగా జి .శరత్ బాబు, కూచి వెంకట నాగేశ్వరరావు ( సాయి చిరు), ప్రధాన కార్యదర్శిగా చింతకాయల వంశీకృష్ణ, కోశాధికారిగా ఏలూరి జగదీశ్, కార్యదర్శులుగా జె కె కృష్ణ, మిరియాల రవి బాబు, మహిళా అధ్యక్షురాలు కవురు శారద ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా కొల్లి రమావతి, సీర కొండలరావు, షేక్ ఖాసిం సాహెబ్ వ్యవహరించారు. మాసా బాబురావు తదితరులు మాట్లాడారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు, కవి బండారు జ్ఞాన ప్రసాద్ సంఘ శాశ్వత నిధికి రూ 5000 లు వితరణ చేశారు. ఇకపై ప్రతినెల పేద కళాకారుని నగదు సహాయం అందజేస్తానని వెల్లడించార%ౌ

# పేదరహిత జిల్లాగా గుంటూరును తీర్చిదిద్దేందుకు చర్యలు

### గుంటూరు జిల్లా సమీక్షా సమావేశంలో జిల్లా ఇన్ చార్జ్ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి

### గుంటూరు జిల్లా సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని స్పష్టం

### ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ప్రజాప్రతినిధులకు, అధికారులకు సూచన

### సకాలంలో రైతులకు రుణాలు మంజూరు చేయాలని ఆదేశం

### గుంటూరు మిర్చికి జాతీయ అవార్డు రావడంపై మంత్రి దుర్గేష్ హర్షం

### క్షేత్రస్థాయిలో పీ4 విధానం అమలు చేయాలని పిలుపు









**గుంటూరు జులై 8 మనం ప్రతినిధి :** జిల్లా సమీక్షా సమావేశంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించే దిశగా పనిచేయాలని గుంటూరు జిల్లా ఇన్ చార్జ్ మంత్రి కందుల దుర్గేష్ అధికారులకు, ప్రజాప్రతినిధులను ఆదేశించారు. మంగళవారం గుంటూరు జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని ఎస్.ఆర్. శంకరన్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఇన్ చార్జ్ మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన డిఆర్ సి జరిగింది. ప్రధానంగా పీ4 విధానం, డిస్ట్రిక్ విజన్ మిషన్, స్వర్ణాంధ్ర 2047,అగ్రికల్చర్, హార్టికల్చర్, ఇరిగేషన్, సివిల్ సప్లైస్,తల్లికివందనం పథకం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. అదేవిధంగా త్రాగునీటి సరఫరా, నూతన రిజర్వాయర్ల నిర్మాణం, తాడేపల్లి నుండి సర్వీస్ రోడ్డులో మంగళగిరి వరకు వీధి దీపాలు ఏర్పాటు, సైడ్ డ్రైన్ల నిర్మాణం, ఒంటరి మహిళ పెన్షన్ల దరఖాస్తుల పరిశీలన,నిబంధనల సడలింపు,జల్ జీవన్ మిషన్ ద్వారా నీటి అవసరాలు తీర్చడం, నియోజకవర్గాల్లో మంచి నీటి సమస్యలు, మిర్చి యార్డు సమీపంలో క్లస్టర్ల వారీగా చిన్నపాటి డంపింగ్ యార్డు ఏర్పాటు, కొండవీడు,ఫిరంగిపురం చర్చిని పర్యాటక సర్క్యూట్ లో భాగంగా చేయడం, గుంటూరు నగరంలో 2 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని విన్నపం, కొత్త అంగన్ వాడీ కేంద్రాల ఏర్పాటు, ఆస్టోనియా స్కాలరిక్స్ అనే మొక్కల స్థానంలో కొత్త మొక్కల ఏర్పాటు,కౌలు రైతులు, వ్యవసాయ సంబంధిత కార్యక్రమాలు, జిల్లాలో ప్రధాన సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. గత డీఆర్ సీ సమావేశంలో నిర్దేశించుకున్న లక్ష్యాలు ఎంత మేర పూర్తిచేశారు, పనుల పురోగతి పై 3 గంటల పాటు సుదీర్ఘంగా చర్చించారు. అంతిమంగా స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని మంత్రి దుర్గేష్ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు సూచించారు. ఈ సందర్భంగా గుంటూరు మిర్చికి జాతీయ అవార్డు రావడంపై మంత్రి దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 14న ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్‌గోయల్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడంపై ఆనందం వ్యక్తం చేశారు. డీఆర్ సీ లో ప్రజా ప్రతినిధులు వెల్లడించిన ప్రతిపాదనలు పరిగణలోకి తీసుకొని ప్రభుత్వంతో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చామన్నారు. ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ సూపర్ -6 పథకాలు అమలు చేస్తున్నామని అందులో భాగంగా తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, అన్నదాత సుఖీభవ, దీపం-2 పథకాల తదితర పథకాల అమలుతీరుపై చర్చించామన్నారు. సౌకర్యవంతంగా ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేసి తీరుతామన్నారు. సంతృప్త స్థాయిలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. పథకాల అమలు జరగడం లేదని ఆరోపిస్తున్న వాళ్లు సూపర్ సిక్స్ పథకాలపై చర్చకు సిద్ధమా అన్న రాబోయే రోజుల్లో గుంటూరు జిల్లాను అగ్రగామిగా నిలబెడుతామని మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ రైతులకు మేలు చేయాలన్న సత్సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాలో నగదు జమ చేస్తున్నామన్నారు. వ్యవసాయంలో సాంకేతికతను వినియోగించి తద్వారా మేలు కలిగించే కిసాన్ డ్రోన్ లను రైతులకు సబ్సిడీకే అందిస్తున్నామన్నారు. గతం కంటే ఎక్కువగా అన్నదాత సుఖీభవ క్రింద రైతులకు రూ.20,000 పెట్టుబడిసాయం అందిస్తున్నామన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల క్రింద వృద్ధులకు ఇచ్చే పెన్షన్ ను రూ.4000 కు పెంచామన్నారు. దివ్యాంగులకు రూ.6000, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.15,000 ఇస్తున్నామన్నారు. ఈ అంశాలన్నింటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.గుంటూరు జిల్లావ్యాప్తంగా రేషన్ కార్డుల దరఖాస్తులకు సంబంధించి 51899 దరఖాస్తులు వచ్చాయని, అందులో 37974 దరఖాస్తుల సమస్యలను పరిష్కరించామని అధికారులు పేర్కొన్నారు. తల్లికి వందనం ద్వారా కుటుంబంలో ఎంత మంది ఉంటే అంతమందికి వర్తింపజేశామని మంత్రి దుర్గేష్ అన్నారు. జిల్లాలో డ్రాపౌట్%ౌ

## కూటమి ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి-డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి





**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 8(మనం న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు అన్నారు జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం లో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చిటికెన శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న దాసరి శేషు ఇంటింటికి తిరిగి కూటం ప్రభుత్వం యాడాది కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పనులు వివరించారు అలాగే వారి నుండి సమస్యలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాల్లో సిసి రోడ్లు డ్రైనేజీలు వచ్చాయని తల్లికి వందనం కింద ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లుల ఖాతాల్లో నగదు జమ చేశారని ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వడంతో పాటు రైతులకు ఎన్నడు లేనివిధంగా 24 గంటల్లోనే ధాన్యం బకాయిలు ఖాతాల్లో జమ చేశారని అనేక రోడ్లను గుంతలు పూడ్చారని ఇలా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు అదే విధంగా నియోజకవర్గ పరిధిలో స్థానిక ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ పార్లమెంటు స్థాయిలో పుట్టా మహేష్ కుమార్ ఇరువురు నియోజకవర్గ అభివృద్ధి కోసం విశేష కృషిని చేస్తున్నారని తెలిపారు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోటం ప్రభుత్వానికి మద్దతుగా నిలబడాలని కోరారు నిన్నటి నుంచి ప్రజలు గమనిస్తే మహిళల పట్ల వైసీపీ పార్టీ వారికి ఉండే నీచమైన బుద్ధి మరొకసారి బయటపడిందని తెలిపారు ఒక శాసన సభ్యురాలిని ఇష్టాను సారం చే సి వైసిపి నేత మాట్లాడడం గతం నుంచి పరిశీలిస్తే ఆడవారిని రాజకీయాల్లోకి లాగి అవమానకరంగా వ్యక్తిత్వ హననానికి పాల్పడడం వైసిపికి అలవాటని మహిళలంతా ఈ విషయంలో వైసిపి పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు ఈ సందర్భంగా గురవాయిగూడెం లో పాత రోడ్డు నూతనంగా సి సి రోడ్డు నిర్మించగా దానికి అనుసంధానంగా డ్రైనేజీ కావాలని గ్రామస్తులు కోరారని త్వరలోనే దీనికి స్థానిక ఎమ్మెల్యే తో మాట్లాడి నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని శేషు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షుడు బూసా సత్యనారాయణ రెడ్డి నాయకులు ఉండవల్లి చంద్రావు బూత్ ఇంచార్జ్ వేముల ఆంజనేయులు జిల్లా రజక సాధికార కన్వీనర్ గంధం అప్పాజీ బండారు వెంకట్రావు మారిశెట్టి హరిబాబు మొగుళ్ళూరి కొండయ్య తటవర్తి శివానందం తదితరులు పాల్గొన్నారు

### ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలి : మాజీ మంత్రి ఆచంట

## ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు వెంకట్ సురేష్



**పెనుమంట్ర జులై 8 మనం న్యూస్ :** వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎమ్మెల్యే తనయుడు పితాని వెంకట్ సురేష్ పిలుపునిచ్చారు.వన మహోత్సవంలో భాగంగా పొలమూరులో మొక్కలు నాటారు.విధ్వంస పాలన నుండి వికాసం వైపు అడుగులు వేస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏడాది పాలన అద్భుతంగా ఉన్నట్టు ప్రజలు కితాభిస్తున్నారని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ సురేష్ అన్నారు. మంగళవారం ఉదయం పెనుమంట్ర మండలం పొలమూరు గ్రామంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పొలమూరు గ్రామంలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం పనితీరును అడిగి తెలుసుకున్నారు. గతంలో పింఛన్లు పెంపు నాలుగు సంవత్సరాలు పట్టిందని చంద్రబాబు వచ్చిన వెంటనే తొలి సంతకంతో పెంపు చేశారని వృద్దులు దివ్యాంగులు చెప్పారు. త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ లబ్ధి బ్యాంకు ఖాతాలో జమవుతుందని అన్నారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తున్నారని చెప్పారు. ఆగస్టు 15వ తేదీ నుండి ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా మహిళలకు ఉచిత బస్ సర్వీసులను నడుపుతున్నట్లు తెలిపారు.డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన. పొలమూరు గ్రామంలో సుమారు 10 లక్షల వ్యయంతో పితాని సత్యనారాయణ కాలనీలో డ్రైనేజీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే తనయుడు పితాని వెంకట సురేష్ శంకుస్థాపన చేశారు. , గత వైసిపి ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించిందని సంక్షేమానికి పెద్దపీట వేసిందని గుర్తు చేశారుకూటమి ప్రభుత్వం డబల్ ఇంజన్ సర్కార్ అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వెలగల బుల్లి రామిరెడ్డి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెనుమెత్స వివేక రాఘవేంద్ర రాజు కదలి ఏడుకొండలు, వరికుటి సాయి కిషోర్, క్లస్టర్ ఇంచార్జ్ చింతపల్లి రామకృష్ణ జనసేన గ్రామ అధ్యక్షులు తోరం వెంకన్నబాబు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## విజయవాడలో 'కన్నప్ప' ప్రత్యేక ప్రదర్శన

### అఘోరాలు , సాధువులు, నాగ సాధువులతో పాటుగా వీక్షించిన డా. ఎం. మోహన్ బాబు





**గాంధీనగర్ జూలై 8 మనం న్యూస్ :** విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'కి మంచి రెస్పాన్స్ వస్తోన్న సంగతి తెలిసిందే. జూన్ 27న విడుదలైన ఈ చిత్రానికి ఆడియెన్స్ నుంచి మంచి ఆదరణ దక్కింది. డివోషనల్ బ్లాక్ బస్టర్‌గా ఈ చిత్రం ఇప్పటికీ సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ క్రమంలో మంగళవారం విజయవాడలో ప్రఖ్యాత గజల్ గాయకుడు, సేవ్ టెంపుల్స్ భారత్ సంస్థ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ కన్నప్ప చిత్రాన్ని ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ స్పెషల్ షోని డా.ఎం. మోహన్ బాబుతో పాటుగా నాగ సాధువులు, అఘోరాలు వీక్షించారు. అనంతరం..డా. ఎం. మోహన్ బాబు మాట్లాడుతూ .. "కన్నప్ప' సినిమాను గొప్పగా ఆదరిస్తున్నారు. ప్రతీ చోటా కన్నప్పకి మంచి స్పందన వస్తోంది. విష్ణు నటనను అందరూ కొనియాడుతున్నారు. ఇక ఈ రోజు ఇలా విజయవాడలో సోదరుడు గజల్ శ్రీనివాస్ నేతృత్వంలో షోను నిర్వహించారు. నాగ సాధువులు, సాధువులు, యోగినిలు, అఘోరాలతో కలిసి మరోసారి సినిమాను వీక్షించడం ఆనందంగా ఉంది' అని అన్నారు.గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ .. "కన్నప్ప'ను వెండితెరపైకి మళ్లీ తీసుకు రావడం ఓ గొప్ప నిర్ణయం. చిత్రం అద్భుతంగా ఉంది. విష్ణు నటన కన్నుల విందుగా అనిపించింది. కన్నప్ప జీవితాన్ని మరోసారి ఇంత అద్భుతంగా తీసిన నిర్మాత మోహన్ బాబు గారికి ధన్యవాదాలు. సినిమా ఆద్యంతం రోమాంచితంగా ఉంది. సంపూర్ణమైన భక్తి రస చిత్రంగా తీసిన చిత్రం అందరినీ ఆకట్టుకుంటోంది. అక్షయ్ కుమార్ గారు, ప్రభాస్ గారు, మోహన్ బాబు గారు, మోహన్ లాల్ గారు, శరత్ కుమార్, విష్ణు నటన అందరినీ కదిలించింది. ఈ రోజు నాగ సాధువులు, సాధువులు, మాతాజీలు, యోగినీలు ఎంతో మంది సినిమాను చూసి ఆనందిస్తున్నారు' అని అన్నారు.

## ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు..



**పోలవరం, జూలై 8 (మనం న్యూస్) :** మహానేత, అపర భగీరథుడు, పేదల మనసుల్లో స్థిరస్థాయిగా నిలిచిన నేత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని పోలవరం ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం స్వర్గీయ వైయస్సార్ 76వ జయంతి వేడుకలు పోలవరం మండలం గూటాలలో ఎంపీపీ సుంకర వెంకట రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుటాలలో వైఎస్ఆర్ విగ్రహాలకు ఎంపీపీ సుంకర వెంకట రెడ్డి, వైసిపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైయస్సార్ అమర్ రహే టు నినాదాలు చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచితంగా వైద్యం అందించాలని ఉద్దేశంతో ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి పేద ప్రజలను ఆదుకున్న మహానుభావుడు వైఎస్ఆర్ అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సంఖ్యామాన్ని సుపరిపాలను అందించిన ఆయన పాలనను ప్రజలు ఎన్నటికీ మరువలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర వెంకట రెడ్డి, ఎంపీటీసీ డి.హరి రామకృష్ణ, మాజీ సొసైటీ అధ్యక్షులు సుంకర అంజిబాబు, వైసిపి నాయకులు జల్లేపల్లి శివరామకృష్ణ, డాక్టర్ శ్రీనివాస్, వైయస్సార్ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమానికి పునాదులు వేసిన గొప్ప మహోన్నత వ్యక్తి వైయస్సార్

## పోడూరు మండలం వైఎస్ఆర్సిపి అధ్యక్షులు.

**పోడూరు జులై 8 మనం న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి బడుగు బలహీన వర్గాల ఎదుగుదలకు,పేద విద్యార్థుల చదువు కొరకు, అణగారిన వర్గాల ఆరోగ్యానికి కుల మతాలు పార్టీలకు అతీతంగా ప్రజలందరి భవిష్యత్తుకు రాష్ట్రంలో సంక్షేమ పునాదులు వేసిన గొప్ప మహోన్నత వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని పోడూరు మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు,కొప్రపాటి వీరాస్వామి కొనియాడారు.మంగళవారం పోడూరు మండలం పెనుమదం గ్రామంలో ఆయన వైఎస్ఆర్సిపి శ్రేణులతో కలిసి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను అత్యంత అంగరంగ వైభవంగా జరిపించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులను అర్పించి బాగోద్వేగానికి గురయ్యారు,తదనంతరం కేక్ కటింగ్ చేసి వైఎస్ఆర్సిపి శ్రేణులకు తినిపించారు.ఈ సందర్భంగా వైసీపీ పోడూరు మండలం అధ్యక్షులు కొప్రపాటి వీరస్వామి మాట్లాడుతూ, 1978లో తొలిసారిగా పులివెందుల శాసనసభ నియోజకవర్గం నుంచి గెలిచి శాసనసభలో అడుగుపెట్టిన వైయస్ రాజశేఖర్ రెడ్డి మొత్తం ఆరుసార్లు పులివెందుల నియోజకవర్గం నుంచి శాసన సభ్యులుగా ఎన్నికయ్యారని, నాలుగు సార్లు కడప నుంచి లోకసభకు ఎన్నికయ్యారని ఓటమి ఎరుగని ధీరుడు అని తెలిపారు. 2003లో పాదయాత్రను ప్రారంభించి మండు వేసవిని సైతం లెక్కచేయకుండా 1460 కిలోమీటర్లు నడిచి కాంగ్రెస్ పార్టీని అధికారంలో కి తీసుకువచ్చి ముఖ్యమంత్రి అయ్యారని అన్నారు.తదనంతరం ముఖ్యమంత్రిగా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఉచిత విద్యుత్తుపై తొలి సంతకం చేసి, ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ, వృద్ధులకు పెన్షన్ పెంపు, భారీ నీటి ప్రాజెక్టుల నిర్మాణం, 108, బడుగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇల్లు, ఇలా చెప్పుకుంటే అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి పేద ప్రజలకు అందించి వారి గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచిన మహా యోధుడు వైయస్ రాజశేఖర్ రెడ్డిని తెలియజేశారు. ఆయన బాటలోనే ఆయన తనయుడు



వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, వైయస్ జగన్మోహన్ రెడ్డి కూడా పేద ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోవాలని అనేక సంక్షేమ కార్యక్రమాలు, అమ్మ ఒడి, రైతు భరోసా, గ్రామ సచివాలయాల నిర్మాణం, రైతు భరోసా కేంద్రాలు నిర్మాణం, విలేజ్ క్లినిక్లు వాలంటరీ వ్యవస్థ, వంటివి ప్రవేశపెట్టి ఆయన ముఖ్యమంత్రిగా లేకుంటే నేటి రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎటువంటి విధ్వంస పాలన సాగుతుందో ప్రజలకు అర్థమయ్యేలా పరిపాలన చేశారని కొనియాడారు. కాబట్టి 2029లో వైఎస్ఆర్సిపి విజయమే లక్ష్యంగా, పాలకొల్లు నియోజకవర్గంలో గుడాల గోపి గెలుపుని లక్ష్యంగా చేసుకుని ఎటువంటి కష్టాన్నైనా ఎదుర్కొని పనిచేసి వైయస్సార్సీపి బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి గ్రామ అధ్యక్షులు గెద్దాడ వెంకటరమణ, యూత్ మండల అధ్యక్షులు దిగమర్తి నాగరాజు, ముమ్మిడివరపు ఆంజనేయులు,లీగల్ సెల్ మండల అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు,పాలకొల్లు నియోజకవర్గం బూత్ కమిటీ కన్వీనర్ కొల్లు వెంకట్రావు, ఎం రాము, బీరా రాజశేఖర్, దొంగ భాస్కరరావు,బత్తుల సుధాకర్, టి రత్నరాజు,దుక్కిపాటి జగపతి, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఏళ్ల తరబడి నలిగిపోతున్న పోలవరం ప్రాజెక్టు నిర్వాశితుల సమస్యలు పరిష్కరించాలి

## - కలెక్టర్ కు వినతి పత్రం

వెలేరుపాడు, జూలై 8 మనం న్యూస్ : పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం వలన విలీన మండలాలైన వెలేరుపాడు, కుకునూరు మండలాల్లోని వేల కుటుంబాలు సర్వం కోల్పోతున్నాయి. ఆ కుటుంబాలలో గిరిజన కుటుంబాలే అధికంగా ఉన్నాయి. సుమారు గడిచిన 15 సంవత్సరాల కాలం నుండి ప్రభుత్వాలు సరైన విధానంలో సర్వేలు చేయక నిర్వాశితుల జీవితాలతో ఆడుకుంటున్నారు. దీంతో ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేస్తున్నా వేలా కుటుంబాలు అనేక సమస్యలతో బాధపడుతున్నాయి. ప్రభుత్వం దృష్టికి నిర్వాశితులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేసి సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలని, అలాగే గోదావరి వరదల వలన ఆర్థికంగా నష్టపోవటమే కాకుండా తాత్కాలిక పునరావాస ప్రాంతంలో ఆయా కుటుంబాలు పడుతున్న ఇబ్బందులు అనేకం.గోదావరి వరదల వలన ముంపు గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, పోలవరం నిర్వాసితుల ప్రధాన సమస్యలు గురించి వెలేరుపాడు సిపిఐ మండల సమితి మంగళ వారము వేలేరుపాడు మండల స్థానిక తాసిల్దార్ కార్యాలయం కు విచ్చేసిన ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి కు వినతి పత్రం అందజేశారు. ఈ వినతి పత్రం లో నిర్వాశితులు పలు సమస్యలు గురించి పోలవరం ప్రాజెక్టు వలన మండలం మొత్తం ముంపుకు గురవుతుంది. అందుకే మండలం





మొత్తాన్ని యూనిట్ గా తీసుకుని పునరావాసం కల్పించడంతో పాటు ప్యాకేజీ అందించాలి అని మిగులు భూములను ప్రభుత్వం తీసుకొని నష్టపరిహారం రైతులకు అందించాలి. స్థానిక అర్హతలు అన్ని ఉన్న ప్రాజెక్టు నష్టపరిహారానికి అనర్హులుగా వేల కుటుంబాలను పేర్కొన్నారు. ఆ అవకతవకలను సరిచేసి అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి న్యాయం చేయాలిఅని,గతంలో గిరిజనులకు భూమికి భూమి ఇచ్చిన అవి అనేకచోట్ల ఆ భూయజమానులతో గొడవలు జరుగుతున్నాయి. వాటిని సరి చేయాలి అని 2017,వ సంవత్సరంలో పెట్టిన కటాఫ్ తేదీతో సంబంధం లేకుండా తరలించే నాటికి 18, సంవత్సరాలు నిండిన యువతి యువకులకు ప్యాకేజీ ఇవ్వాలి. పునరావాస ప్రాంతంలో ఇల్లు పంపకాల విషయంలో సరైన విధానం అవలంబించాలి. వేల కుటుంబాలను ఒకే చోట(చల్లవారిగూడెం) పునరావాసం కల్పిస్తున్నారు దానికి అనుగుణంగా ఉపాధి చూపించాలి. పోలవరం వలన నష్టపోతున్న కుటుంబాలకు అందించే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, స్ట్రక్చర్ వేల్యూ, భువిలువలు, ఇతర ప్యాకేజీలు అన్నీ ఒకేసారి ఇచ్చి తరలించాలి. అలాగే ఇటీవల తొలగించిన జగన్నాధపురం గ్రామానికి చెందిన 140, కుటుంబాలు, నడింగొమ్ము కాలనీ 27 ,కుటుంబాలు, వెలేరుపాడు సెంటర్లో 94, కుటుంబాల పేర్లకు ప్యాకేజీ వర్తింప చేయాలి. పాతపూచిరాల, మద్దిగట్ల, సుద్దగుంపు, చాగరపల్లి, తాట్కూర్ గొమ్ము కాలనీ వీటితోపాటు మరికొన్ని గ్రామాలు ముంపుకు గురయ్యే గ్రామాలను 41, కాంటూర్ పరిధిలో కలపాలి. పైన పేర్కొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన అవి పరిష్కరించేలా కృషి చేయాలని వినతి పత్రం అందజేశారు..

# ఈ దుంపను చాలా మంది తేలిగ్గా తీసుకుంటారు.. కానీ దీంతో కలిగే లాభాలు ఏమిటో తెలుసా..?





ప్రకృతిలో మనకు అనేక రకాల దుంపలు అందుబాటులో ఉన్నాయి. ఒక్కో దుంప ఒక్కో ప్రత్యేకతను కలిగి ఉంటుంది. వాటిల్లో కంద కూడా ఒకటి. దీన్నే పులగంద అని కూడా అంటారు. ఆంగ్లంలో ఎలిఫెంట్ ఫుట్ లేదా ఎలిఫెంట్ యామ్ అని పిలుస్తారు. దీంతో అనేక రకాల వంటకాలను చేస్తుంటారు. కంద పులుసు, వేపుడు, టమాటా కూర వంటివి చేసి తింటారు. ఈ దుంప వాస్తవానికి ఎంతో రుచిగా ఉంటుంది. అయితే దీన్ని వండే ముందు బాగా కడగాల్సి ఉంటుంది. మీద ఉండే పొట్టు తీసి బాగా కడిగి అప్పుడే వండాలి. కందను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఇందులో ఉంటాయి. ఈ దుంపల్లో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అనేక రకాల పోషకాలు లభిస్తాయి.

**జీర్ణ వ్యవస్థకు..**

100 గ్రాముల ఉడకబెట్టిన కందలో చాలా తక్కువ మొత్తంలో క్యాలరీలు ఉంటాయి. అలాగే సంక్లిష్టమైన పిండి పదార్థాలు, ఫైబర్, ప్రోటీన్లు, విటమిన్లు బి6, సి, బి9, బి1, బి2, బి3లతోపాటు పొటాషియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్, ఐరన్, జింక్, కాపర్, మాంగనీస్, ఫ్లేవనాయిడ్స్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఈ దుంపల్లో సమృద్ధిగా ఉంటాయి. కందను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్దకం తగ్గేలా చేస్తుంది. కంద ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తుంది. అంటే దీన్ని తింటే మన జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుందన్నమాట. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. కందను తింటే అజీర్తి ఉండదు. గ్యాస్ తగ్గిపోతుంది. పైల్స్ ఉన్నవారికి కంద ఎంతగానో మేలు చేస్తుంది. జీర్ణాశయం, పేగుల్లో ఉండే అల్సర్లు కూడా నయమవుతాయి.

**షుగర్, కొలెస్ట్రాల్‌కు చెక్..**


కంద గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. పేరుకు దుంప అయినప్పటికీ దీన్ని తింటే రక్తంలో షుగర్ స్థాయిలు పెరగవు. పైగా కందలో అల్లన్‌టోయిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకునేలా చేస్తుంది. దీంతో షుగర్ స్థాయిలు తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారికి కంద ఎంతగానో మేలు చేస్తుంది. కందలో అధికంగా ఉండే ఫైబర్ మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. కందలో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. శరీరంలో సోడియం స్థాయిలను నిర్వహిస్తాయి. దీంతో కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గడంతోపాటు రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. హైబీపీ, గుండె జబ్బులు ఉన్నవారికి కంద ఎంతగానో మేలు చేస్తుంది.

**బరువు తగ్గేందుకు..**

పేరుకు దుంప అయినప్పటికీ కందను తింటే చాలా తక్కువగా క్యాలరీలు లభిస్తాయి. పైగా ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల కందను తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. కందను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఎంతగానో మేలు జరుగుతుంది. దీంతో బరువును నియంత్రణలో ఉంచుకోవచ్చు. కందలో అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లమేటరీ కారకాలుగా పనిచేస్తాయి. వీటి వల్ల శరీరంలో ఉండే వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. కందను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే నొప్పుల నుంచి బయట పడవచ్చు. కందలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి, బీటా కెరోటిన్, ఫినోలిక్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా చూస్తాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి....

## – సీపీఐ కుక్కునూరు కార్యదర్శి కొన్నెలక్ష్మయ్య



**కుక్కునూరు, జులై 08 ( మనం న్యూస్ ):** మోదీ అవలంభిస్తున్న విధి విధానాలను వ్యతిరేకిస్తూ నేడు జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీపీఐ కుక్కునూరు మండల సమితి కార్యదర్శి కొన్నె. లక్ష్మయ్య పిలుపునిచ్చారు.మంగళవారం మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ కార్యాల యాలు, బ్యాంకుల అధికారులను కలసి కరపత్రాలను అందజేసి సమ్మె కు సంఘీభావం తెలపాలని ఆయన కోరారు.అనంతరం లక్ష్మయ్య మాట్లాడుతూ మోదీ పరిపాలనలో కార్మిక, కర్షకలకు తీవ్ర అన్యాయం జరిగిందనిన్నారు.నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసి రూ 26 వేలు కనీస వేతనం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. మోదీ అనుసరించిన ఆర్థిక విధానాల కారణంగా దేశంలో పేదరికం,అసమానతలు, ఆకలి, నిరుద్యోగం పెరిగిందని ఆయిన పేర్కొన్నారు. బడ్జెట్ కేటాయింపులో జాతీయ ఉపాధి హామీ పథకానికి మోదీ ప్రభుత్వం తూట్లు పొడిచిందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి కూరాకుల. బాబూరావు పాల్గొన్నారు..

# వైయస్సార్ సేవలు చిరస్మరణీయం



**జగ్గంపేట. జూలై 8 మనం న్యూస్ :** జగ్గంపేట నియోజకవర్గం లో వైయస్సార్ జయంతి వేడుకలు ఆయా మండలాల్లో ఘనంగా నిర్వహించారు దీనిలో భాగంగా మండల కేంద్రమైన జగ్గంపేటలో మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు తమ పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు జ్యోతుల రామస్వామి ఆధ్వర్యంలో జగ్గంపేట గ్రామ ఉపసర్పంచ్ బండారు రాజా అధ్యక్షతన వైఎస్ఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . పార్టీ కార్యాలయం నుంచి అధిక సంఖ్యలో బైక్ ర్యాలీతో మెయిన్ రోడ్ లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి చేరుకున్నారు. అనంతరం అభిమానుల నడుమ భారీ కేకును కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా బండారు రాజా మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని సీఎంగా గెల్పించాలని, జ్యోతుల చంటిబాబుని జగ్గంపేట నియోజక వర్గం ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. తమ నాయకుడు చంటిబాబు అందుబాటులో లేకపోయినా పిలుపుమేరకు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు రావడం సంతోషదాయకరం అన్నారు. ఈ కార్యక్రమంలో దోమల గంగాధర్. ఇళ్ల అప్పారావు కాపు. కంచి లక్ష్మణ దొర.పె ద్దాడ రాజబాబు. బొడ్డిరెడ్డి చక్రరావు. జాన్ వెస్లీ. ఉయ్యూరు నాని. సూరిమిల్లి రాంబాబు. కోన ముత్యాలరావు. కర్రీ శ్రీను. ముమ్మన సోమరాజు చిట్టిమోని సత్యనారాయణ. ముల%శీ%పాక సురేష్. కొట్టు శివ రామకృష్ణ. కేసునీడి శ్రీను. వల్లేపు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దివంగత సీఎం వైస్ రాజశేఖర్ రెడ్డి జయంతి



**పాలకొల్లు, జూలై 8,మనం ప్రతి నిధి :** పాలకొల్లు నియోజకవర్గంలో స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలో ముఖ్యఅతిథిగా నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు పాల్గొన్నారు.,ఈ కార్యక్రమం లో ,గున్నం నాగబాబు , యడ్ల తాతాజీ , చెల్లం ఆనంద్ ప్రకాష్ , చిలుకూరి కుమార దత్తాత్రేయ వర్మ , ఎంపీపీ ఇనుకొండ ధనలక్ష్మి రవికుమార్ ,ఉచ్చుల స్టాలిన్ , కోరాడ శ్రీనివాస్ , కొప్రపాటి వీరస్వామి , పి ఏసురాజు , కర్రా జయసరితా , మద్దా చంద్కళ, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, గ్రామ అధ్యక్షులు,అనుబంధ విభాగాల అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా,, మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు,మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దివంగత మహానేత ప్రజలకు చేసిన సేవలు మరువలేనివి

## వైయస్సార్సీపి యువనేత చెరుకువాడ నరేష్





**ఆచంట జూలై 8 మనం న్యూస్ :** దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తన ప్రభుత్వ హయాంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు తనయుడు వై ఎస్ ఆర్ సి పి యువనేత నరేష్ అన్నారు మంగళవారం ఆచంటలో దివంగత మహానేత వైయస్సార్ 76 వ జయంతి వేడుకలు గ్రామ సర్పంచ్ కోట సరోజిని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి సీనియర్ నాయకులు ముప్పాల వెంకటేశ్వరరావు షేక్ ఖాసిం సాహెబ్ తదితరులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు అనంతరం పిల్లలకు వృద్ధులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు తొలుత దివంగత మహానేత వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు జోహార్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జోహార్ జోహార్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వైయస్సార్ జయంతి సందర్భంగా మేన్ని బ్రదర్స్ ఆధ్వర్యంలో పేదలకు వస్త్రాలు పంపిణీ



**తాళ్లపూడి, 8 జూలై (మనం న్యూస్) :** దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ పుట్టినరోజు పురస్కరించుకొని అన్నదేవరపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యులు కొవ్వూరు నియోజకవర్గం సమన్వయకర్త తలారి వెంకట్రావు ఆధ్వర్యంలో 50 మంది పేదలకు వృద్ధులకు మేన్ని బ్రదర్స్ వితరణతో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కోలిశెట్టి నాగేశ్వరరావు, ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, జిల్లా ఉపాధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వరరావు గజ్జరం సర్పంచ్ గండి రాంబాబు, పిట్టా శ్రీనివాస్, మేన్ని గణేష్, మేన్ని చిట్టి, మెన్ని శేషగిరి, మెన్ని చిన్న, ప్రకాష్ , అర్జున్, నాగేశ్వరరావు వైయస్సార్ అభిమానులు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం మొక్కలు నాటిన టిడిపి నాయకులు



**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 8(మనం న్యూస్) :** జంగారెడ్డిగూడెం మండలం నిమ్మలగూడెం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యక్రమంలో భాగంగా పండ్ల మొక్కలు నాటే కార్యక్రమంలో టిడిపి నాయకులునరేష్ గ్రామ నాయకులుకార్యక్రమంలో పాల్గొనడం జరిగింది